ప్రజాశక్తి

బుధవారం 29 మార్చి 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా





పోలవరం ఎత్తు తగ్గిస్తే ప్రతిఘటన

నిరసన దీక్షలో అఖిలపక్ష నేతలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : రాష్ట్రానికి జీవనాడైన పోలవరం ప్రాజెక్టును బ్యారేజీ స్థాయికి తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజుకో మాట చెబుతూ నాటకాలాడుతున్నాయని అఖిలపక్ష నేతలు విమర్శించారు. పోలవరం ఎత్తును తగ్గిస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాగే వ్యవహరిస్తే పెద్దఎత్తున రైతాంగాన్ని సమీకరించి ఢిల్లీని ముట్టడిస్తామన్నారు. విజయవాడ లెనిన్ సెంటర్లో సిపిఐ ఆధ్వర్యాన మంగళవారం పోలవరం ప్రాజెక్టు పరిరక్షణ కోరుతూ నిరసన దీక్షలు చేపట్టారు. ఈసందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తోందన్నారు. ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, రైల్వేజోన్, పోలవరం ప్రాజెక్టు వంటివి విభజన చట్టంలో రాష్ట్రానికి హక్కుగా ఉన్నా వాటిని కేంద్రం అటకెక్కిస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతకాని వారిలా ఉన్నారని, పోలవరం ఎత్తు తగ్గిస్తే ఆయన చరిత్ర హీనుడుగా మిగిలిపోతారని అన్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పునరావాస పనులను పూర్తిగా అటకెక్కించిందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొంగ నాటకాలతో రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ పోలవరం విషయంలో మోడీ వద్ద నోరు మెదపడం లేదని విమర్శించారు. పోలవరం నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలన్నారు. ప్రతి కుటుంబానికీ రూ.10 లక్షల నష్టపరిహారం అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు అన్యాయం జరిగితే సహించేది లేదన్నారు. పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పేదలకు, గిరిజనులకు, నిర్వాసితులకు ఇప్పటి వరకు పరిహారం చెల్లించలేదన్నారు. జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ సిఎం జగన్ ఎంతో కీలకమైన సాగునీటి శాఖ మంత్రిగా అసమర్థుడిని పెట్టుకున్నారని విమర్శించారు. ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రం వద్ద జగన్ గట్టిగా మాట్లాడాలని డిమాండ్ చేశారు.



దీక్షల్లో అఖిలపక్ష నేతలు

ప్రభుత్వాస్పత్రుల వైద్య సేవలు భేష్

- వరల్డ్ బ్యాంకు కంట్రీ డైరెక్టర్ ఆగస్టీ టానో కౌమే
- ఆధునాతన మౌలిక వసతులపై సంతృప్తి

ప్రజాశక్తి - భవానీపురం : ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వాస్పత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని వరల్డ్ బ్యాంకు కంట్రీ డైరెక్టర్ ఆగస్టీ టానో కౌమే సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావులతో కలిసి మంగళవారం విజయవాడ భవానీపురంలోని వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని వరల్డ్ బ్యాంకు కంట్రీ డైరెక్టర్ ఆధ్వర్యంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం సందర్శించింది. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించింది. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆగస్టీ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాస్పత్రుల ద్వారా అందిస్తున్న వైద్య సేవలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రుల్లో ఆధునాతన మౌలిక వసతులు, వైద్య పరికరాల ఏర్పాటు చేయడంతోపాటు నాణ్యత ప్రమాణాలతో వైద్య సేవలను, మందులను అందజేయడం పట్ల వరల్డ్ బ్యాంకు బృందం సంతృప్తిని వ్యక్తం చేసిందన్నారు.



భవానీపురంలోని వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న వరల్డ్ బ్యాంక్ కంట్రీ డైరెక్టర్ ఆగస్టీ టానో కౌమే, బృందం సభ్యులు

ఈకార్యక్రమంలో వరల్డ్ బ్యాంకు బృందం సభ్యులు ట్రైనా ఎస్ హక్యూజున్‌కో ఒనీషి భవనా భాటీయా ఆడ్రౌవ్ డి గుడ్‌లాండ్ సుధీప్‌మెంజుంజర్ కార్తీక్ పెంటాల్ అమీత్ నాగరాజు, లక్ష్మి శ్రీపాద, కృష్ణసాగులు, కలెక్టర్ ఎస్ డిల్లీరావు, డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం.సుహాసిని, క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ ఉషారాణి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ నళిని దేవి, ఎస్‌హెచ్ఓ నర్సింగ్ డాక్టర్ నాయక్, డిపిఎంవో డాక్టర్ నవీన్, వైద్య అధికారి రిమ్‌సా సానియా పాల్గొన్నారు.

31న మెగా జాబ్‌మేళా

వార్త 6లో

'బార్' నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సుందర్, శ్రీధర్

ప్రజాశక్తి - విజయవాడ : బెజవాడ బార్ అసోసియేషన్ (బిబిఎ) అధ్యక్షులుగా కె.బి.సుందర్ విజయం సాధించారు. 2023-24 సంవత్సరం నూతన కమిటీకి సోమవారం ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీపడిన కెబి సుందర్ తన సమీప ప్రత్యర్థి డేవిడ్ రత్నకుమార్‌పై 74 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సుందర్‌కు 861 ఓట్లు రాగా, డేవిడ్‌కు 786 ఓట్లు వచ్చాయి. అలాగే ఉపాధ్యక్ష పదవికి పోటీ పడిన పుప్పాల శ్రీనివాసరావు, తన సమీప ప్రత్యర్థి బి భార్గవ్‌పై 170 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. శ్రీనివాసరావుకు 909 ఓట్లు రాగా, భార్గవ్‌కు 739 ఓట్లు వచ్చాయి. ప్రధాన కార్యదర్శి పదవికి పోటీపడిన జన్ను శ్రీధర్, రాజాపై 294 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. శ్రీధర్‌కు 954 ఓట్లు రాగా, రాజాకు 660 ఓట్లు వచ్చాయి. జాయింట్ సెక్రటరీ పదవికి ముగ్గురు పోటీ పడగా, వారిలో నరహరిశెట్టి జ్యోతికన్నా 150 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. జ్యోతికన్నాకు 669 ఓట్లు రాగా, తన సమీప ప్రత్యర్థులు కె మహాలక్ష్మికి 519 ఓట్లు, రమేష్‌కు 414 ఓట్లు వచ్చాయి. కోశాధికారి పదవికి పోటీ పడిన సుబ్రహ్మణ్యంపై బత్తుల వెంకటేశ్వరరావు 757 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. వెంకటేశ్వరరావుకు 1140 ఓట్లు రాగా, సుబ్రహ్మణ్యంకు 383 ఓట్లు వచ్చాయి. స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పదవికి పోటీ పడిన పగడాల ఆంజనేయులు తన సమీప ప్రత్యర్థి కొల్లిపర నవీన్‌కుమార్‌పై 670 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆంజనేయులకు 1107 ఓట్లు రాగా, నవీన్‌కు 437 ఓట్లు వచ్చాయి. మహిళా కార్యదర్శి పదవికి ఎనిమిది ఓట్ల మెజార్టీతో పి.జయలక్ష్మి విజయం సాధించారు. ఆమె ఎస్‌వి రాజ్యలక్ష్మీపై గెలుపొందారు. లైబ్రేరియన్ పదవికి జరిగిన పోటీలో ఎ.పాండురంగ విఠల్ 168 ఓట్ల మెజార్టీతో కెబి అమర్నాథ్‌పై విజయం సాధించారు. విఠల్‌కు 837 ఓట్లు రాగా , అమర్నాథ్‌కు 669 ఓట్లు వచ్చినట్లు ప్రధాన ఎన్నికల అధికారి డిపి రామకృష్ణ తెలిపారు. బెజవాడ బార్ అసోసియేషన్ పరిధిలో 2,436 ఓట్లు ఉండగా, 1692 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. తమకు అత్యధిక మెజార్టీతో విజయం చేకూర్చిన వారికి ఈసందర్భంగా విజేతలు కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ అభివృద్ధికి, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని నూతన అధ్యక్షులు కెబి సుందర్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, ఇతర విజేతలు అన్నారు. నూతన కమిటీకి బెజవాడ బార్ అసోసియేషన్ ప్రస్తుత ప్రధాన కార్యదర్శి గంధం శ్రీనివాసరావు, అధ్యక్షులు చంద్రగిరి విష్ణువర్ధన్ ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు.

'పది'పై పక్కా ప్రణాళికతో కృషి

- విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి
- పరీక్షలకు తీర్చిదిద్దుతున్న 'గొల్లనపల్లి' పాఠశాల


ప్రజాశక్తి - గన్నవరం : కృషి చేయలేని వాడు రుషి కాలేడు.. పట్టుదలతో చదవలేని వాడు పదో తరగతిలో ఉత్తీర్ణత కాలేడు. కషి, పట్టుదల పిల్లల్లో పెంపొందించి పదో తరగతిలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించే దిశగా కృష్ణాజిల్లా గన్నవరం మండలం గొల్లనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కషి చేస్తున్నారు. ఈఏడాది ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక



ప్రణాళికను ఉపయోగించుకుని పిల్లలను రెండు గ్రేడ్లుగా విభజించి వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. దీని అంతిమ లక్ష్యం పిల్లలు ఉత్తీర్ణత కావడమే. ఈఏడాది టెన్త్‌లో ఉత్తమ

(మిగతా 6లో)

చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ



కెఎస్.జగదీశ్వరరావు, హెచ్‌ఎం, జడ్‌పిహెచ్ స్కూల్, గొల్లనపల్లి

పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నాం. విద్యార్థులను దత్తత తీసుకుని స్టడీ అవర్స్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేస్తున్నాం. ముఖ్యంగా సి, డి గ్రేడ్ల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం. పేరెంట్ కాల్ ద్వారా విద్యార్థుల చదువుపై ప్రతిరోజూ ఆరా తీస్తున్నాం. మా పాఠశాలకు 10 పరీక్ష ఫలితాల్లో మండల, జిల్లా స్థాయిలో ఉన్న మంచి గుర్తింపును పదిలం చేసుకుంటాం. స్ఫూర్తి మెటీరియల్‌ను వినియోగించడంతోపాటు అదనపు తరగతుల సమయంలో అల్పాహారం అందిస్తున్నాం. మా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు మొత్తం 86 మంది ఉన్నారు.

ఒత్తిడి లేకుండా చదువు



హాసిని, విద్యార్థిని


ఉపాధ్యాయులు మాపై ఒత్తిడి లేకుండా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించడం ద్వారా మా సామర్థ్యాన్ని అంచనా వేసి మరింత మెరుగైన ఫలితాలు సాధించడానికి కషి చేస్తున్నారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రణాళికాబద్ధంగా, సమయం వధా కాకుండా ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. దీంతో తప్పనిసరిగా టెన్త్ ఉత్తీర్ణత సాధించాలనే పట్టుదల మాలో పెరిగింది. చదువు పట్ల ఆసక్తి పెరుగుతోంది.

సులువుగా అర్థమయ్యే పద్ధతుల్లో శిక్షణ



కొలంటి అవినాష్, విద్యార్థి

చదువులో వెనుకబడిన విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే పద్ధతుల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించి సందేహాలు నివృత్తి చేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం నిర్వహిస్తున్న స్టడీ అవర్స్ ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తానని నమ్మకం కలిగింది.



రంజాన్ వేళలు

వారం		వేళలు
బుధవారం	ఇఫ్తార్	6.38
గురువారం	సహరి	4.55

స్థలం అన్యాక్రాంతంపై విచారణ

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని నెమలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన స్థలం అన్యాక్రాంతమైందని అదే గ్రామానికి చెందిన కుంభగిరి వీరేందర్ కలెక్టర్‌కు ఫిర్యాదు



చేయడంతో మంగళవారం తిరువూరు ఆర్డీవో వై ప్రచార ప్రసన్నలక్ష్మి విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన ఇరువర్గాలు కార్యాలయానికి వచ్చి ఎవరి వాదనలు వారు ఆర్డీవోకు వినిపించినట్లు తాసిల్దార్ జి బాలకష్ణారెడ్డి తెలిపారు. అనంతరం ఆర్డిఓ తిరువూరు వెళుతూ సాయంత్రం మరోసారి కార్యాలయానికి వచ్చి అభిప్రాయాలను పేపర్‌పై ఇవ్వాలని ఆర్డిఓకు తెలిపారు. విచారణకు హాజరైన అందరూ రావాల్సి ఉండగా, ఇరువర్గాల్లో ఎక్కువమంది గైర్హాజరైనట్లు తెలిసింది. ఈ కేసులో హై స్కూల్‌కు న్యాయం జరుగుతుందా అని గ్రామస్తులు అనుమానిస్తున్నారు.

వికాస్‌లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: నున్న గ్రామంలోని వికాస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జుబ్లీ వారి సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ మిరియాల వెంకటేశ్వరరావు, కళాశాల చైర్మన్ నర్సిరెడ్డి, కళాశాల సెక్రటరీ ఎన్ సత్యనారాయణరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రమణ, జాతీయ సేవా సమితి కోఆర్డినేటర్ ఎన్.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాలలో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహనా సదస్సు మంగళవారం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రతి వారం తమ కళాశాలలో వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమానికి ప్రదాన వక్తగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిఐ లక్ష్మి పాల్గొని మాదక ద్రవాల వినియోగంపై ఆందోళన వ్యక్తం చేస్తూ విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాశృాల సైకాలజిస్ట్ అండ్ కౌన్సిలర్ శ్రీపతి జగదీష్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.నాగార్జున, డాక్టర్ కె.రమేష్, హెల్త్ సొసైటీ కౌన్సిలర్ ఎం.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

మత్స్యకారుల జీవనోపాధికి కృషి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మత్స్యకారుల జీవనోపాధికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని వారి అభ్యున్నతికి పలు చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ పేర్కొన్నారు.పిఎంఎంఎస్‌వై పథకం ద్వారా ఇబ్రహీంపట్నంలోని మత్స్యకార సహకార సంఘ సభ్యులకు లంకె అంకమోహనరావు ఆధ్వర్యంలో మత్స్యశాఖ అధికారులు డిడిఎ నాగరాజు, ఎడిసిఎస్ చక్రాని సమక్షంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా మంగళవారం లబ్ధిదారులకు పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొబైల్ మార్కెటింగ్ సౌకర్యం కోసం మూడు చక్రాల ఆటో వెయింగ్ మిషన్ డస్ట్‌బిన్స్, మైక్ సిస్టం సహా 8 మందికి టివిఎస్ మోపెడ్లు, ఐస్ బాక్సులు ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటిని సద్వినియోగం చేసుకుని జీవనోపాధి పొందాలని వారికి సూచించారు.

వేమూరి బలరామ్ 'స్వాతి చినుకులు' గ్రంథానికి

లక్ష్మి నారాయణ జైనీ జాతీయ సాహిత్య పురస్కారం

ప్రజాశక్తి-విజయవాడ: జైనీ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సినీ దర్శకులు, నవలా రచయిత డాక్టర్ ప్రభాకర్ జైనీ తన



తండ్రి పేరుతో ఇస్తున్న 'లక్ష్మీనారాయణ జైనీ జాతీయ పురస్కారం' ఈ సంవత్సరం 'స్వాతి' సంస్థల అధినేత వేమూరి బలరామ్ రాసిన 'స్వాతి చినుకులు' గ్రంథానికి లభించింది. ఈపురస్కార సభ ఈనెల 30న సాయంత్రం విజయవాడ గాంధీనగర్‌లోని హోటల్ ఐలాపురం ఏసీ ఆడిటోరియంలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు హాజరు కానున్నారు. ఈ పురస్కారానికి లక్ష రూపాయల నగదుతో రచయితను ఘనంగా సత్కరిస్తారు. ఇదే వేదికపై విజయలక్ష్మీ జైనీ నిర్మాతగా, డాక్టర్ ప్రభాకర్ జైనీ దర్శకత్వంలో రూపొందించనున్న 'స్వాతి బలరామ్... అతడే ఒక సైన్యం' బలరామ్ బయోపిక్ చిత్రం షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ఆడియో సీడీని సిసిఎల్ఎ అడిషనల్ కమిషనర్ ఎఎండి ఇంతియాజ్ ఆవిష్కరిస్తారు.

తాటి బెల్లంతో రక్తహీనత నివారణ : కలెక్టర్



ప్రజాశక్తి-విజయవాడ: రక్తహీనతను నివారించడంలో తాటిబెల్లం ఎంతో శ్రేష్టమైనదని, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల బాలికలకు 30 రోజుల పాటు తాటి బెల్లం పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు. విజయవాడ పాయకపురం ప్రభుత్వ సాంఘీక సంక్షేమ వసతి గీహ బాలికలకు మంగళవారం తాటి బెల్లం పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ కౌమార బాలికలలో రక్తహీనతను నివారించేందుకు మూక్తి భారత్ పథకం ద్వారా ఐరన్ పోలిక్ యాసిడ్ ట్యాబ్‌లెట్లను పాఠశాలలు, కళాశాలల్లో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అదనంగా జిల్లా వ్యాప్తంగా సాంఘీక సంక్షేమ వసతి గృహ బాలికలకు తాటి బెల్లం పంపిణీ చేసిన్నట్లు తెలిపారు. వసతి గృహ సంక్షేమ అధికారులు విద్యార్థుల ఆరోగ్యపట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. తరచు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి నెలవారీ రక్తహీనత శాతాన్ని గుర్తించి ప్రత్యేక రిజిష్టర్‌లో నమోదు చేయాలన్నారు. రక్తహీనతతో పాటు ఇతర అనారోగ్య లక్షణాలను గుర్తిస్తే తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి ఎన్ వి. విజయభారతి, వసతి గృహ సంక్షేమ అధికారులు పి. సుజాత, సరోజగ్రేస్స్ నార్త్ తహాశీల్ధార్ సిహెచ్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటీకరణతో పేదలకు విద్య దూరం : యుటిఎఫ్

ప్రజాశక్తి-మైలవరం: రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాల వల్ల రాబోయే రోజుల్లో విద్య కార్పొరేటీకరణ కాబోతుందని, తద్వారా పేద విద్యార్థులకు విద్య దూరం కానుందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు అన్నారు. 'భారత రాజ్యాంగం సామాజిక న్యాయం' అనే అంశంపై విద్యా సదస్సు స్థానిక నెంబర్ ఫోర్ పాఠశాలలో సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బైజుస్ కార్యక్రమాల వల్ల త్వరలో పాఠశాలను కుదించడం, ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించడం జరుగుతుందన్నారు. దీని వల్ల సామాజిక న్యాయం కుంటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య, పాల్, బాబురావు, కె.గంగరాజు, మైలవరం మండల అధ్యక్షులు ఎం శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శి వసంతరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

పార్థీనియం మొక్కలను నివారించాలి : సునీత

ప్రజాశక్తి-విజయవాడ: జిల్లా వ్యాప్తంగా నిర్వహించే సామూహిక పార్థీనియం (వయ్యారి భామ) మొక్కల నిర్మూలన కార్యక్రమంలో జిల్లాకు చెందిన వ్యవసాయ అనుబంధ శాఖ



అధికారులు సిబ్బంది పంచాయితీరాజ్, రెవెన్యూ తదితర ప్రభుత్వ శాఖల సిబ్బంది భాగస్వామ్యులై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డ్వామా పిడి జె. సునీత కోరారు. మండల అభివృద్ధి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మండల వ్యవసాయ అధికారులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక బృందాల సభ్యులు, గ్రామ సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పారిశుద్ధ్యకార్మికులు వారి పరిధిలో పార్థీనియం (వయ్యారి భామ) కలుపు మొక్కల నిర్మూలన కార్యక్రమంలో పాల్గొని పార్థీనియం మొక్కలను గుర్తించి వాటిని కూకటి వేళ్ళతో పెకిలించి రెండు రోజుల బహిరంగ ప్రదేశాలలో ఎండబెట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వాటిని దగ్ధం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమాన్ని బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు నున్న గ్రామంలో ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి ప్రారంభించనున్నారని ఆమె తెలిపారు.

91 రోజులపాటు నిషేధాజ్ఞలు : సిపి

ప్రజాశక్తి-విజయవాడ

నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో సెక్షన్ 30 పోలీసు యాక్ట్ 1861 ప్రకారం వచ్చే నెల 1 నుంచి 91 రోజుల పాటు నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పోలీసు



కమిషనర్, మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మెజిస్ట్రేట్ కాంతిరాణా టాటా తెలిపారు. ఈమేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...ప్రజా జీవనానికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండటానికి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఈ నిషేధాజ్ఞలు అమలులోకి వస్తాయన్నారు. నిషేధాజ్ఞలు అమలు ఉన్న సమయంలో పోలీస్ కమీషనరేట్ పరిధి లో ఎటువంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు, నిరసన ధర్నా కార్యక్రమాలు పోలీస్ వారి ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించరాదన్నారు. నిషేధాజ్ఞలు అతిక్రమించి నిర్వహించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-భవానీపురం: మహిళలు ఆర్థికంగా శక్తివంతులు కావాలనేది జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం స్థానిక 39వ డివిజన్ విద్యాధరపురం షాదీఖానాలో 38, 39, 40, 41 డివిజన్లలో స్వయం సహాయక సంఘాల్లో మహిళలకు వైఎస్ఆర్ ఆసరా పథకం కింద మూడవ విడత చెక్కు పంపిణీ కార్యక్రమం జరిగింది. 487 స్వయం సహాయక సంఘాల్లోని 4870 మందికి రూ.3,38,51,654 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు రహమతున్నీసా, గుడివాడ నరేంద్ర రాఘవ, యరడ్ల అంజనేయరెడ్డి, ఎండి ఇర్ఫాన్, ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్ షేక్ గౌస్ మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వీరులపాడు: మహిళ సాధికారతే లక్ష్యంగా సిఎం జగన్ పాలన కొనసాగుతోందని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు పేర్కొన్నారు. జుజ్జూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడో విడత వైఎస్ఆర్ ఆసరా



వీరులపాడులో...

నగదు చెక్కును మంగళవారం డ్వాక్రా మహిలలకు అందజేశారు. మండల పరిధిలోని 1055 మహిళా సంఘాలకు రూ.8.74 కోట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోటేరు మల్లేశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ షహనాజ్ బేగం, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, మండల పార్టీ కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు కోటేరు ముత్తారెడ్డి, సర్పంచ్‌లు రమావత్ కోటి, గ్రామ బందెల రాణి, మారపాక మహాలక్ష్మి, షోడగిరి రాజశ్రీ పాల్గొన్నారు.



అక్రమ మైనింగ్ ప్రాంతం పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: కొత్తూరు-తాడేపల్లి రిజర్వ్ ఫారెస్ట్, జక్కంపూడి ప్రాంతాల్లో అక్రమ మైనింగ్ ప్రదేశాలను మంగళవారం విజయవాడ సబ్ కలెక్టర్ అతిథి సింగ్ పరిశీలించారు. కొత్తూరు రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని కొత్తూరు తాడేపల్లి, జక్కంపూడి గ్రామాల పరిధిలో జరిగిన అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై మాజీ సైనికుడు పిల్లి సురేంద్రబాబు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో పోలవరం కాలువ వద్ద నుంచి తనిఖీలు ప్రారంభించి అక్రమ మైనింగ్ జరుగుతున్న అన్ని ప్రాంతాలను సందర్శించారు. కొత్తూరు రిజర్వ్ ఫారెస్ట్ వద్ద అక్రమ మైనింగ్ స్థలాలను సందర్శించి వీడియోలు తీశారు. రైతులతో మాట్లాడి అక్రమ మైనింగ్‌పై వారి అభిప్రాయాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ తహాశీల్దార్ జాహ్నవి, ఫారెస్ట్, మైనింగ్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. కొత్తూరు తాడేపల్లిలో అక్రమంగా పోలవరం మట్టిని తరలిస్తున్నారని సబ్ కలెక్టర్‌కు తాడేపల్లి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు.

25 మంచినీటి ట్యాంకర్ల ఏర్పాటు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: నియోజకవర్గ ప్రజల తాగునీటి అవసరాల కోసం 25 మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. పట్టణంలోని ఆయన నివాసంలో మంగళవారంవ విలేకరులతో మాట్లాడుతూ ట్యాంకర్ల ఏర్పాటుకు రూ.62.50 లక్షలు కేటాయించిన ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేవంలో వడ్లమూడి రాంబాబు, ఆవుల రామారావు, కస్తూర్తి శ్రీనివాసరావు, చావా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'కలుపు మొక్కలను నిర్మూలించాలి'

ప్రజాశక్తి-తిరువూరు: ప్రజల ఆరోగ్యానికి విఘాతంగా మారి న వయ్యారిభామ కలుపు మొక్కలను పూర్తిగా గ్రామాల్లో నిర్మూలించాలని మండల పరిషత్ అభివద్ధి అధికారి ఎం.నాగేశ్వరావు సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచా యతీ కార్యదర్శులకు సర్పంచ్ లకు, వ్యవసాయ శాఖ సిబ్బందికి, ఆరోగ్య కార్యకర్తలకు వయ్యారి భామ కలుపు మొక్కల నిర్మూలన కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి గద్దల భార తి, వ్యవసాయ అధికారి పద్మా, పశు వైద్య, పిహెచ్ సి డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణ పరిధిలో 20వ వార్డు మంగళవారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం పర్యటించారు. వార్డు లో ప్రతి వీధి తిరిగుతూ ప్రజల సమస్యల గురించి తెలుసుకున్నారు. వేసవిలో మంచినీటి ఎద్దడిని నివారించేందుకు పట్టణములోని అన్నీ వార్డులలో ప్రత్యేక చర్యలలో భాగంగా క్లోరిన్ పరీక్షలు విధిగా నిర్వహించి ప్రజలకు తాగునీటి నీటిని సరఫరా చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు తడి-పొడి చెత్త వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బంది కి అందజేయాలని సూచించారు. మురుగు కాలవలలో పూడిక తీసి బ్లీచింగ్ చల్లించాలి అని సూచించారు.

గెలుపే ధ్యేయంగా పనిచేయాలి : వర్ల

ప్రజాశక్తి-పెదపారుపూడి

పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త, నాయకుడు పని చేయాలని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో టిడిపి మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. 2024 ఎన్నికలలో పార్టీ గెలవకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధిలో రాష్ట్రం వంద సంవత్సరాలు వెనక్కి వెళ్లిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి నాలుగు స్థానాలను గెలుచుకోవడంతో వైసిపి ప్రభుత్వానికి చెంప పెట్టులా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, కార్యదర్శి మసిముక్కు రాంబాబు,చిలకా ఆంజనేయులు, కూచిపూడి సుబ్బయ్య, గొరిపర్తి రవికుమార్, నారాయణస్వామి, మాజీ ఎంపీపీ పునుకొల్లు వెంకటరత్న ప్రసాద్, సజ్జా శివకుమార్, నత్తా వాణి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి-చలపల్లి

మండల పరిధిలోని మంగళాపురం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఊర చెరువు పూడిక తీత పనులను అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊర చెరువులో పూడిక తీసిన మట్టితో గ్రామంలోని ప్రభుత్వ పల్లప్రాంతాలు మెరక చేయించుకోవాలని సూచించారు. అంతర్గత రోడ్లు, అంగన్వాడి, సచివాలయం, ఉన్నత పాఠశాల, పి ఎస్ సి ఎస్ కార్యాలయంలోని పల్లపు ప్రాంతాలకు ఈ మట్టిని ఉపయోగించుకోవాలని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు గ్రామస్తులకు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, పీఏసీఎస్ ఛైర్మన్ పేరం నాగిరెడ్డి, పంచాయతీ ఈఓ సుబ్బారావు, వైఎస్ఆర్ సీపీ నాయకులు వాలంటీర్లు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఎల్ఏ అనుచరుల ఆగడాలను అరికట్టాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

తనను స్థానిక ఎమ్మెల్యే అనుచరులు చంపుతామని బెదిరిస్తున్నారని పామర్రు టిడిపి ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదచేశారు. ప్రజాస్వామ్య విలువలను అపహాస్యం చేస్తున్న ఎమ్మెల్యే అనుచరుల ఆగడాలను అరికట్టాలని, చెరువు తవ్వకం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ రంజిత్ బాషా, జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జాషువాలకు మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామర్రు నియోజకవర్గంలో లోపించిన శాంతి భద్రతలను పరిరక్షించాలని కోరారు.

గ్రామ పంచాయతి కార్యాలయము, కోడూరు

టెండరు ప్రకటన

తేది:28-3-2023

ఎన్‌టిఆర్‌జిల్లా, ఎ.కొండూరు మండలం, కోడూరు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు ది. 30-03-2023వ తేదీ మధ్యాహ్నం 02.00 గం.లకు కోడూరు గ్రామపంచాయతీ కార్యాలయం నందు సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శి చే లేదా వారి అనుమతి పొందిన వారిచే స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 03.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరము	పనికాలము	ధరావత్తు రూ.
1.	గ్రామపంచాయతీ పరిధిలో వీధి దీపముల నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	గ్రామపంచాయతీ పరిధిలో పిడబ్ల్యుఎస్ స్కీం నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతములు చెల్లించబడును.

సం॥ తేళ్ళూరి సురేష్‌బాబు
సర్పంచ్
గ్రామపంచాయతీ, కోడూరు

సం॥ ఎం.భాస్కరరావు
పంచాయతీ కార్యదర్శి
కోడూరు. ఫోన్: 98481 64185

గ్రామ పంచాయతి కార్యాలయము, కుమ్మరికుంట్ల

టెండరు ప్రకటన

తేది:27-3-2023

ఎన్‌టిఆర్‌జిల్లా, ఎ.కొండూరు మండలం, కుమ్మరికుంట్ల గ్రామపంచాయతీలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు ది. 29-03-2023వ తేదీ ఉదయం 11.00 గం.లకు కుమ్మరికుంట్ల గ్రామపంచాయతీ కార్యాలయం నందు సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శి చే లేదా వారి అనుమతి పొందిన వారిచే స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 12.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరము	పనికాలము	ధరావత్తు రూ.
1.	గ్రామపంచాయతీలో పిడబ్ల్యుఎస్ స్కీం నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	గ్రామపంచాయతీ పరిధిలో వీధి దీపముల నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతములు చెల్లించబడును.

సం॥ శ్రీమతి లావూరి గీతామహాలక్ష్మి
సర్పంచ్
గ్రామపంచాయతీ, కుమ్మరికుంట్ల

సం॥ కె.టి.రాజు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, కుమ్మరికుంట్ల

నగర పంచాయతీ కార్యాలయము, తిరువూరు

ఆర్.ఓ.సి. నెం. 169/2022/ఎ1 **తేది: 28-03-2023**

బహిరంగ వేలం నోటీసు

తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని 2023-24 సం॥నకు కూరగాయల మార్కెట్టు షాపింగ్ కాంప్లెక్స్‌కు సంబంధించి ది.31-03-2023న సాయంత్రం 04-00 గం.లకు నగరపంచాయతీ కార్యాలయం ఆవరణలో బహిరంగ వేలం ద్వారా లీజుకు ఇవ్వబడును. సదరు బహిరంగ వేలంలో పాల్గొనువారు ముందుగా ఈ దిగువ నుదహరించిన విధముగా గజిట్ నోటిఫికేషన్‌ను షరతులకు లోబడి వేలం పాటల యందు పాల్గొనవచ్చును. మరియు ఇతర వివరములకు కార్యాలయం పనిచేయు వేళల యందు సంబంధిత గుమస్తా నుండి తగు సమాచారం తెలుసుకొనవచ్చును.

వ.నెం.	గుత్త వివరము	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ	వేలము కాలంలో ముందుగా చెల్లించవలసిన ధరావత్తు రూ.	వేలం కాలములో ముందుగా ఉద్చు ఛార్జీలు నిమిత్తం చెల్లించవలెను.	గుత్తకాల పరిమిత్తి
1.	పేట బాపనయ్య కూరగాయల మార్కెట్ (ఒక్కొక్కషాపుకు)	1,00,000	10,000-00	1000-00	ది.01-4-2023 నుండి ది.31-3-2024 వరకు

గమనిక:- వేలంపాటలో పాల్గొనదలచినవారు ముందస్తుగా రూ.100/- స్టాంపు పేపరును సమర్పించి వేలం పాటలో పాల్గొనవలెను.

సం॥ ×××××××
కమీషనరు,
తిరువూరు నగరపంచాయతీ.

గ్రామ పంచాయతీ కార్యాలయం, పెద్దవరం

నందిగామ మండలం, ఎన్‌టిఆర్ జిల్లా

టెండరు ప్రకటన **తేదీ : 24.3.2023**

ఎన్‌టిఆర్ జిల్లా,నందిగామ మండలం పెద్దవరం గ్రామ పంచాయతీ నందు 2023-24 సం..నకు ది.1.4.2023 నుండి 31.3.2024 వరకు కాంట్రాక్టు లేబర్ పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులకు ది.29.3.2023వ తేదీ ఉదయం 12 గం.లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు టెండరుదార్ల సమక్షంలో గ్రామ కార్యదర్శి గారిచే గాని,వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు తెరువబడును. ఇతర వివరాలకు గ్రామపంచాయతీ పనివేళల్లో సంప్రదించవలెను.

వ.నెం.	పని వివరాలు	కావాల్సిన సిబ్బంది	పని కాలము	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ	2	01.4.2023 నుండి 31.3.2024	రూ.2,000-00
2.	ఎలక్ట్రిషియన్	2	01.4.2023 నుండి 31.3.2024	రూ.2.000-00
3.	స్వీపర్	2	01.4.2023 నుండి 31.3.2024	రూ.2,000-00

గమనిక : 1) ప్రస్తుతం పని చేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. 2) నిధులు లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును. 3) టెండరు స్వీకరించుటకు, నిరాకరించుటకు,ఏ కారణము లేకుండా రద్దు చేయు అధికారము గ్రామ పంచాయతీకి కలదు.

సం॥ బాణావత్తు చినదేవి,
సర్పంచ్, పెద్దవరం

సం॥ టిబిఎన్ జనార్ధన్ కుమార్,
పంచాయతీ కార్యదర్శి, పెద్దవరం

5న 'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే కార్మిక, కర్షక పోరాట ప్రదర్శనలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి పిలుపునిచ్చారు. మంగళవారం అవనిగడ్డలోని లంకమ్మమాన్యం, నాగాయలంకలోని అంబేద్కర్ నగర్లో చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించి కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు అన్నపరెడ్డి నాగమణి, ఉగాది పవిత్ర, నాగాయలంక మండలానికి చెందిన అంగన్వాడీ జిల్లా అధ్యక్షులు ఎం.నిర్మల జ్యోతి, ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఎల్.కోమలి వాణి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సాంబశివరావు, ప్లాట్ రిక్షా యూనియన్ నాయకులు సిహెచ్ రాజారావు పాల్గొన్నారు.

భూ రికార్డుల నవీకరణకు ప్రాధాన్యత : కైలే

ప్రజాశక్తి-పమిడిముక్కల

గత వందేళ్లకాలంలో ఏ ప్రభుత్వమూ చేయలేని సాహసాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేశారనీ, దీనిలో భాగంగానే భూముల రీ సర్వేకు శ్రీకారం చుట్టారని పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ అన్నారు. పమిడిముక్కల మండలంలోని తాడంకి గ్రామంలోని 22 ఎ భూముల సాగుదారులకు మంగళవారం ఆయన పట్టాలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం సాగుభూములు, ఇళ్ల స్థలాలు, పట్టాలకు రిజిస్ట్రేషన్ డిజిటల్ పద్ధతుల్లో చేస్తుండటం వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఉయ్యూరు ఆర్‌డిఒ విజయ్‌కుమార్, తహశీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపిడిఒ సుధా ప్రవీణ్, తాడంకి జంపాన ధనలక్ష్మి, మేరుగు లక్ష్మి, వైసిపి పమిడిముక్కల మండల అధ్యక్షులు యలమంచిలి గణేష్, ఎంపిపి కాసాని వేద సుప్రజ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, గ్రామ కార్యదర్శి సునీత, పెద్దలు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతి కార్యాలయము, జువ్వనపూడి

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. నిల్/2023 **తేది:27-3-2023**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, జువ్వనపూడి గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు ది. 01-4-2023 నుండి ది. 31-3-2024 వరకు పనిచేయుటకు ది. 31-3-2023 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 02.00 గం.ల నుండి 03.00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 03.00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా పథకమునకు ట్యాంకు నిర్వహణ పనులకు -1 (ఒకవ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై పారిశుధ్య నిర్వహణ పనులకు -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
3.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై వీధి దీపముల ఎలక్ట్రీషియన్ పనులకు -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గ్రామపంచాయతీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 2) పంచాయతీ నిధులు నిల్వలు బట్టి సొమ్ము చెల్లించబడును. 3) టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. 4) సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 5) సింగిల్ టెండర్లు ఆమోదించబడవు.

సం॥ నీలపాల పేరేసు
సర్పంచ్
గ్రామపంచాయతీ, జువ్వనపూడి

సం॥ ఎస్.నరేష్
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, జువ్వనపూడి

గ్రామ పంచాయతి కార్యాలయము, అప్పికట్ల

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. నిల్/2023 **తేది:27-3-2023**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, అప్పికట్ల గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు ది. 01-4-2023 నుండి ది. 31-3-2024 వరకు పనిచేయుటకు ది. 31-3-2023 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12.00 గం.ల నుండి 01.00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 01.00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా పథకమునకు ట్యాంకు నిర్వహణ పనులకు -1 (ఒకవ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై పారిశుధ్య నిర్వహణ పనులకు -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
3.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై వీధి దీపముల ఎలక్ట్రీషియన్ పనులకు -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గ్రామపంచాయతీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 2) పంచాయతీ నిధులు నిల్వలు బట్టి సొమ్ము చెల్లించబడును. 3) టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. 4) సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 5) సింగిల్ టెండర్లు ఆమోదించబడవు.

సం॥ శ్రీమతి వెల్లంకి సరళదేవి
సర్పంచ్
గ్రామపంచాయతీ, అప్పికట్ల

సం॥ ఎస్.నరేష్
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, అప్పికట్ల

గ్రామ పంచాయతి కార్యాలయము, చినపారుపూడి

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. నిల్/2023 **తేది:27-3-2023**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, చినపారుపూడి గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు ది. 01-4-2023 నుండి ది. 31-3-2024 వరకు పనిచేయుటకు ది. 31-3-2023 వ తేదీ శుక్రవారం ఉదయం 10.00 గం.ల నుండి 11.00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు ఉదయం 11.00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా పథకమునకు ట్యాంకు నిర్వహణ పనులకు -1 (ఒకవ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై వీధి దీపముల ఎలక్ట్రీషియన్ పనులకు -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గ్రామపంచాయతీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 2) పంచాయతీ నిధులు నిల్వలు బట్టి సొమ్ము చెల్లించబడును. 3) టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. 4) సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 5) సింగిల్ టెండర్లు ఆమోదించబడవు.

సం॥ శ్రీ నగుళ్ళ శ్రీనివాసరావు
సర్పంచ్
గ్రామపంచాయతీ, చినపారుపూడి

సం॥ ఎస్.నరేష్
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, చినపారుపూడి

విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-వత్సవాయి: ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన మోడల్ పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన వారికి వత్సవాయి జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి వత్సవాయి జిల్లా పరిషత్ హైస్కూల్ ఎం.శారదా, రెండోవ బహుమతి అన్నపూర్ణ స్కూల్ కె.హర్షిని, వత్సవాయి జిల్లా పరిషత్ స్కూల్ వై.వసంత, మూడో బహుమతి వెంకటేశ్వర స్కూల్ యోగేశ్వర్ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు బి.రాము, హైస్కూలు ఇన్చార్జి హెచ్ఎం ఈ.పిచ్చేశ్వరమ్మ, యుటిఎఫ్ నాయకులు హలీం, విద్యాసాగర్, కిరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు భార్గవ్, మనోహర్ పాల్గొన్నారు.



బిఎన్ఆర్ గోల్డ్, డైమండ్ షోరూమ్ సందర్శన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: బిఎన్ఆర్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని విశాఖపట్నం శ్రీ శారద పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి అన్నారు. ఎంజి రోడ్డులో నూతనంగా ప్రారంభించిన బిఎన్ఆర్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్‌ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా షోరూం అధినేతలు బి.నాగిరెడ్డి, బి.రోహిత్‌రెడ్డిని ఆశీర్వదించారు. సంస్థ మంచి అభివృద్ధి సాధించాలని, ప్రజలకు సేవ చేయాలని అన్నారు.



కనుమూరులో పోలీస్ పికెట్

ప్రజాశక్తి-గంపలగూడెం: ఇరు వర్గాల మధ్య పరస్పర ఘర్షణలపై గంపలగూడెం పోలీస్ స్టేషన్లో మంగళవారం కేసులు నమోదయ్యాయి. కనుమూరు గ్రామంలో ఆదివారం ఓ ఇంటి వద్ద కార్యక్రమానికి అధికార పార్టీ నాయకుని ట్రాక్టర్‌తో కట్టలేరు నుంచి ఇసుకను తెచ్చారు. దీనిని టిడిపికి చెందిన రేగళ్ల కోటిరెడ్డి ఫోటోలు తీసి అధికారులకు, ఇతర గ్రూపులకు షేర్ చేశాడు. దీంతో ట్రాక్టర్‌కు సంబంధించిన వ్యక్తి ఫోటోలు తీసిన వ్యక్తితో గొడవ పడ్డాడు. దీంతో కోటిరెడ్డికి, పిఎసిఎస్ అధ్యక్షుడు చెరుకు భాస్కర్‌రెడ్డిలకు గాయాలయ్యాయి. ఇద్దరి ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేశామని, గ్రామంలో పోలీసు పికెట్ ఏర్పాటు చేశామని ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు.

కాలుష్య నియంత్రణ శాఖ తనిఖీలు


ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రం కాలుష్యం కారణంగా కొండపల్లిలోని హజరత్ సయ్యద్ షాబుఖారి దర్గాకు మసీదుకు వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలుష్య నియంత్రణ శాఖకు ఫిర్యాదు అందడంతో మంగళవారం అధికారులు ఎన్‌టిటిపిఎస్ పరిసర ప్రాంతాల్లో రెండు గంటల పాటు శాంపిల్స్ సేకరించారు. అయితే ఎన్‌టిటిపిఎస్ వాహనంలో దర్గా ప్రాంతానికి కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు రావడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. ఎన్‌టిటిపిఎస్ కాలుష్యంతో రోగాల పాలవుతున్నామని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఫిర్యాదులు చేస్తే కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు వ్యవహరించిన తీరు చాలా నిర్లక్ష్యంగా ఉన్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దర్గా ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేలా ఎన్‌టిటిపిఎస్ యాజమాన్యం చర్యలు చేపట్టాలని మసీదు కమిటీ సెక్రటరీ, న్యాయవాది మసూద్ అలీజిన్నా, దర్గా ముతవల్లి షాజహబాబు, బాజీ సయ్యద్ ఖాజా అల్తాఫ్‌రాజా కోరారు.



పరిటాలలో ఎంఎల్ఎ పర్యటన

ప్రజాశక్తి-కంచికచర్ల: పరిటాల గ్రామంలో మంగళవారం నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యద్దనపూడి ఆనంద జోష్ణ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మార్త రజిని శ్రీనివాస్, నాయకులు చింతా రవీంద్ర, విజయ రామారావు, రామకష్ణ, కార్యదర్శి షేక్ మీర్జావలి పాల్గొన్నారు.


విజయవాడ రైల్వేస్టేషన్ వద్ద


విజయవాడ రూరల్‌లో...


జగ్గయ్యపేటలో...

5న 'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-విజయవాడ: ఆటో, మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మోటార్ వెహికల్ చట్ట సవరణ బిల్లు రద్దు చేయాలని కోరుతూ వచ్చే నెల 5న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో ఆటో, మోటార్ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు, సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ కోరారు. విజయవాడ రైల్వేస్టేషన్ మెయిన్ గేటు గడియార స్తంభం వద్ద ఆటో కార్మికుల విస్తృత సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలాది రూపాయలు జరిమానాలు విధించే జివో నెంబర్ 21 రద్దు చేయాలని, ప్రభుత్వ బ్యాంకుల ద్వారా సబ్సిడీతో ఆటోలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ సిఐటియు అధ్యక్షులు కె.దుర్గారావు, సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె దుర్గావళి, రైల్వే స్టేషన్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు డి.కోటయ్య, ఎ.నాగబ్రహ్మం, సుబ్బరాజు, టి.ప్రభుదాసు, ఎ.వి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాణిగారితోట 15వ డివిజన్ సుందరయ్య గ్రంథాలయం వద్ద చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.చంద్రశేఖర్, తూర్పు సిటీ ఆటో వర్కర్ సీనియర్ నగర ప్రధాన కార్యదర్శి రూబెన్‌కుమార్, అర్బన్ లారీ మోటార్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి మోహన్, నాయకులు కోటేశ్వరావు, అప్పలనాయుడు, సత్యం తదితరులు పాల్గొన్నారు. స్థానిక దుర్గాపురంలోని సిఐటియు నగర కార్యాలయంలో గోడపత్రిక విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు కె.దుర్గారావు, ఎంవి సుధాకర్, టి.ప్రవీణ్, ఎం.బాబురావు, టి.ప్రభుదాసు, బి.గోవింద్ పాల్గొన్నారు. విద్యుత్ సవరణ బిల్లు రద్దు కోరుతూ చలో ఢిల్లీ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (యుఇఇయు) రీజనల్ అధ్యక్షులు ఎల్.రాజు కోరారు. ఈ మేరకు గుణదల స్టోర్స్, గుణదల డివిజన్, ట్రాన్స్‌ఫార్మర్స్ డివిజన్ కార్యాలయాల ముందు పోస్టర్‌ను ఆవిష్కరించారు. **ప్రజాశక్తి-చందర్లపాడు:** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చందర్లపాడు మండల కేంద్రంలో కార్మిక కర్షక ర్యాలీని విజయవంతం చేయాలని ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, సిఐటియు నాయకులు కె.గోపాల్, వేల్పుల ఏసోబు, తోట రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు షేక్ హుస్సేన్, ఉద్దండు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, గ్రాడ్యుటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంక్షేమ పథకాల అమలు చేయాలని బిఎల్ఓ డ్యూటీలను అంగన్వాడీలకి నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ కొండపల్లి శాంతి నగర్ అంగన్వాడీ సెంటర్ వద్ద గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడరూరల్:** చలో ఢిల్లీ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు భాగస్వామ్యం కావాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ కోరారు. నిత్యావసరాల ధరలు తగ్గించాలని, రైతాంగంకు మద్దతు ధరలు చట్టం తేవాలని, రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల సరుకులు ఇవ్వాలని, మోటారు రవాణా సవరణ చట్టం రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ సుబ్బారెడ్డి, సిఐటియు విజయవాడ రూరల్ మండల కార్యదర్శి టి.నరసింహారావు, మేస్త్రి గణపతి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గంపలగూడెం:** స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా సంఘం అధ్యక్షుడు గువ్వల సీతారామిరెడ్డి, నాయకులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి, మీసాల గోపి, జానపాటి వెంకటేశ్వరరావు, గుంటుపల్లి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. గోడపత్రిక ఆవిష్కరణలో ముఠా రిక్షా వర్కర్ సీనియర్ అధ్యక్షులు గోపన పెద్ద వీరయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజారావు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని విలియంపేట, రంగస్వామి బజారు, రాజీవ్ చౌక్, రైతు బజార్ సెంటర్, బలుసుపాడు సెంటర్లలో మంగళవారం కరపత్రాలు పంపిణీ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.కమల మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చాక ప్రజా సంపదనంతా కార్పొరేట్లకు దోచిపెడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు డి.సుధారాణి, పి.కనకదుర్గ, డి.అలివేలు మంగ, కుమారి, కోటమ్మ, రమణ, తిరుపతమ్మ, సీతారాములు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** తిరువూరు షాదీఖానాలో జరిగిన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ జనరల్ బాడీ సమావేశంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి ఎం.ప్రభాకరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వత్సవాయి:** కన్నెవీడు గ్రామంలో కరపత్రాలు పంచుతూ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.రాము, రాయల సుదర్శన్, ఉప్పర స్వామి, వెంకట రమణ, రత్నబాబు, ప్రవీణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్మృతివనం పనుల పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ: అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్ అధికారులను ఆదేశించారు. స్వరాజ్య మైదానంలో జరుగుతున్న పనులను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడుతూ కారిడార్ మొత్తంలో గ్రానైట్ ఫుట్‌ఫాత్, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. రాత్రి వేళల్లోనూ పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నూతన కమిటీ ఎన్నిక



ప్రజాశక్తి-విజయవాడరూరల్: ఎపి నాయీ బ్రాహ్మణ సంఘం నున్న గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. అధ్యక్షులుగా కోడూరు కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా మునుగోటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా దొడ్డి చింతలకుమార్, సహాయ కార్యదర్శిగా అవనిగడ్డ ప్రసాద్, కోశాధికారిగా కోడూరు భానుప్రకాష్, గౌరవాధ్యక్షులుగా మేడూరు వెంకటేశ్వరరావు, 15 మంది గ్రామ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ద్రాక్షారపు సూరిబాబు పాల్గొన్నారు. నాయీ బ్రాహ్మణ వృత్తికి రక్షణ కల్పించాలని, రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని, వత్తిదారులకు 50 శాతం సబ్సిడితో రూ.5 లక్షలు రుణం ఇవ్వాలని, సెల్యూన్‌కు 250 యూనిట్లు విద్యుత్ సబ్సిడీ ఇవ్వాలని సమావేశంలో తీర్మానించారు.

31న డ్రామా జూనియర్స్ ఆడిషన్స్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: జీ తెలుగు ఆధ్వర్యంలో నిర్వహించే డ్రామా జూనియర్స్ సరికొత్త సృజనాత్మక కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ నెల 31వ తేదీన విజయవాడలో ఆడిషన్స్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. డ్రామా జూనియర్స్‌తో పాటు సింగింగ్‌షోలో పాల్గొనే వారి కోసం ఆన్‌లైన్ ఆడిషన్స్ ఇప్పటికే నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 31న హోటల్ ఐలాపురంలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9154984009 ఫోన్ నెంబరుకు సంప్రదించాలన్నారు.

అన్ అకాడమీ స్కాలర్‌షిప్ టెస్టు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో అన్ అకాడమి ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్ టెస్టును నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి కె.ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల సౌలభ్యం కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతిలో స్కాలర్‌షిప్ టెస్టును నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 26వ తేదీ నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు ప్రతిరోజూ పరీక్ష జరుగుతుందన్నారు. విద్యార్థులు వంద శాతం స్కాలర్‌షిప్ పొందే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అన్ అకాడమి ఐఐటీ జెఈఈ, నీట్, యూజీ, ఫౌండేషన్ కోర్సులకు శిక్షణ అందిస్తుందన్నారు. 8వ తరగతి నుండి 12వ తరగతి గల అభ్యర్థులు స్కాలర్‌షిప్ పరీక్షలకు అర్హులన్నారు.

ఆక్రమణలు తొలగించి ఫుట్‌పాత్‌లు నిర్మించాలి

ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ మహాత్మాగాంధీ రోడ్డులో ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగించకుండా మరమత్తులు కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టడం ప్రజాధనాన్ని వృధా చేయడమేనని ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ నగర ప్రధాన కార్యదర్శి ఎంవి ఆంజనేయులు విమర్శించారు. స్థానిక బెల్లపు శోభనాద్రి గ్రంథాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంజి రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌ల మీద ఉన్న ఆక్రమణలు తొలగించి, ఐదు అడుగుల వెడల్పుతో ఫుట్‌పాత్‌లు నిర్మించాలని కోరారు. నగరంలో అన్ని ప్రధాన రోడ్లకు ఫుట్‌పాత్‌లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఎంజి రోడ్డులో ఫుట్‌పాత్‌ల ఆక్రమణల వల్ల కొన్ని చోట్ల అడుగుకే



పరిమితమైందన్నారు. కొన్ని చోట్ల ఫుట్‌పాత్‌ల ఆనవాళ్లే లేకుండా పోయాయన్నారు. పాదచారులకు అనువైన రీతిలో ఫుట్‌పాత్‌లు ఉండాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు విఎస్ రామరాజు పాల్గొన్నారు.

జాతీయ క్రీడల్లోనూ రాణించాలి

పోటీల ప్రారంభంలో కాకినాడ జెఎన్‌టియు రెక్టార్ ప్రొఫెసర్ కె.వి.రమణ

ప్రజాశక్తి గుడ్లవల్లేరు

రాష్ట్ర, జాతీయస్థాయిలో క్రీడల్లో రాణించటం ద్వారా క్రీడా స్ఫూర్తి కలిగిన విద్యార్థులు తమ జీవితంలో అభివృద్ధి పథంలో పయనించొచ్చునని ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ జెఎన్‌టియు రెక్టార్ ప్రొఫెసర్ కె.వి.రమణ అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (కాకినాడ), శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సెంట్రల్ జోన్ అంతర కళాశాలల టోర్నమెంట్ స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల క్రీడా మైదానం వేదికగా మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుండి 69 ఇంజనీరింగ్ కళాశాలల నుండి వచ్చిన విద్యార్థుల నుంచి డాక్టర్ కె.వి.రమణ, గౌరవ అతిథి డిఎస్‌పి. సత్యానందం గౌరవ వందనం స్వీకరించారు. తొలుత



మాట్లాడుతున్న కె.వి.రమణ



పురుషుల కబడ్డీ పోటీలు

ముఖ్య అతిథి కె.వి.రమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, గౌరవ అతిథి డి.ఎస్.పి. సత్యానంద్ సెంట్రల్ జోన్ టోర్నమెంట్-2023 పతాకాన్ని, కళాశాల పతాకాన్ని, కళాశాల కో-సెక్రటరీ అండ్ కో - కరస్పాండెంట్ వల్లూరుపల్లి రామకృష్ణ ఆవిష్కరించారు. అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి సెంట్రల్ జోన్ అంతర కళాశాలల టోర్నమెంట్-23 ప్రారంభించారు. కె.వి.రమణ, సత్యానందం, కళాశాల కో సెక్రటరీ అండ్ కో కరస్పాండెంట్ వల్లూరుపల్లి రామకృష్ణ మాట్లాడారు. క్రీడా నైపుణ్యాలు ఆకాశమే హద్దుగా ఉండాలని, శాంతియుత వాతావరణానికి స్నేహపూరిత ప్రాభవానికి ప్రతీకయైన శాంతి కపోతాన్ని ఎగుర వేసి క్రీడాకారులకు సందేశాన్ని ఇచ్చారు. సుమారు 2170 మంది విద్యార్థి క్రీడాకారులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్, సెంట్రల్ జోన్ టోర్నమెంట్-2023 చైర్మన్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి.ప్రసాద్ తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు పురుషులు, మహిళా విభాగాల్లో ఈ పోటీలు జరుగుతున్నాయి. క్రీడలు కూడా విద్యలో భాగమేనని, ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సాంకేతికంగా నైపుణ్యానుభవం ఉన్నప్పటికీ వారికున్న అవకాశాలను బట్టి క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు క్రీడాకారులు పొందిన విజయాలను, దేశ ప్రగతికి చేస్తున్న కృషిని, అంచెలంచెలుగా వారు జీవితంలో ఎదిగిన విధానాన్ని గుర్తు చేశారు. జెఎన్‌టియుకె అంతర కళాశాలల కార్యదర్శి డాక్టర్ జి.పి.రాజు, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డాక్టర్ జి.శ్యామ్‌కుమార్ పర్యవేక్షించారు. కన్వీనర్‌గా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.కోదండ రామారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మత్తి శివశంకర్ వ్యవహరించారని కళాశాల ప్రిన్సిపాల్, సెంట్రల్ జోన్ టోర్నమెంట్-2023 చైర్మన్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి.ప్రసాద్ పేర్కొన్నారు. ఆరు జిల్లాల నుండి హాజరైన క్రీడాకారులకు అవసరమైన అన్ని ఏర్పాట్లుచేశామని కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి.ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎంఆర్‌సిహెచ్ శాస్త్రి, డైరెక్టర్(ఎఎస్‌అండ్ఎ) డాక్టర్ బి.కరుణ కుమార్, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్రబాబు, విభాగాధిపతులు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత నమోదుకు ప్రత్యేక పోర్టల్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలోని నిరుద్యోగ యువత, వారి విద్యా అర్హతలకు అనుగుణంగా రిజిస్టర్ చేయడానికి ఒక ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయాలని, అందులో స్కిల్ సెట్ ప్రత్యేకంగా రూపొందించాలని



కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కమిటీతో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్లవల్లి, వీరపనేని గూడెం, చల్లపల్లి పామర్రు తదితర ప్రాంతాల్లో పరిశ్రమలకు అనుకూలమైన భూమి ఉందన్నారు. భూ కేటాయింపు 21 రోజుల్లో పూర్తి చేస్తున్నామన్నారు. మార్చిలో 104 లక్ష్యం కాగా 102 పూర్తి చేశామన్నారు. 27 కేసులకు సంబంధించి క్లయములు రూ.1,41,14,644 చెల్లించామన్నారు. బ్యాంకర్లు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆదేశించారు. స్కిల్ డెవలప్మెంట్ హబ్‌లు జిల్లాలో 7 ఏర్పాటవుతున్నాయన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వెంకట్రావు, మెప్మా పీడీ శివరాం ప్రసాద్, పలువురు జిల్లా అధికారులు, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైద్యుల స్నాతకోత్సవం

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం చిన్న అవుటపల్లి లోని డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాలలో సోమవారం రాత్రి 2017వ బ్యాచ్ వైద్య విద్యార్థులకు పట్టాలు డాక్టర్ వైఎస్సార్ వైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ కోరుకొండ



బాబ్జి, కళాశాల డీజీ చదలవాడ నాగేశ్వరరావు పంపిణీ చేశారు. తొలుత విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అతిథులకు స్వాగతం పలికారు. బాబ్జి మాట్లాడుతూ సమాజానికి స్ఫూర్తినిచ్చేలా ఉత్తమ సేవలందించాలని యువ వైద్యులకు సూచించారు. దయా హృదయంతో అందించే సేవలతోనే వైద్యునికి సంతృప్తి ఉంటుందన్నారు. నైతిక విలువలతో కూడిన వైద్యులుగా మెరుగైన సేవలందించాలని డీజీ నాగేశ్వరరావు కోరారు. డాక్టర్లుగా పట్టా పొందిన తర్వాత మీరు సమాజంలో చేసే సేవలు మంచి పనులు గుర్తింపు తెస్తాయని చెప్పారు. కార్యక్రమంలో యూజీ, పీజీ వైద్య విద్యార్థులు.. తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

క్షీరబంధు చెక్కు అందచేత

గన్నవరం(హనుమాన్‌జంక్షన్) :

బాపులపాడు మండలం రంగన్నగూడెం ఎంపిఎంఎసిఎస్ సభ్యులు చట్టు రంగారావు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కృష్ణా మిల్క్ యూనియన్ తరపున క్షీర బంధు పథకంలో రంగారావుకు మంజూరైన రూ.50 వేలు చెక్కును రంగన్నగూడెం ఎంపిఎంఎసిఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, గ్రామ ప్రముఖులు, సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు చేతుల మీదుగా రంగారావు భార్య చట్టు రంగమ్మకు అందచేశారు. ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం పాలకేంద్రం పాలక వర్గ సభ్యులు పుసులూరు వెంకట రంగారావు, తుమ్మల వీరబాబు, కృష్ణా మిల్క్ యూనియన్ సూపర్‌వైజర్ అక్షింతల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అరుదైన వంటలకు రోబోచెఫ్

అమ్మ చేతి వంటలను మైమరపించేలా 'బుచుక్'కు అమర్నాథ్ రూపకల్పన

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

కృష్ణాజిల్లా మచిలీపట్టణానికి చెందిన యువ ఇంజనీర్ జె.అమర్నాథ్ ఘుమ ఘుమలాడే వంటలు తయారుచేయటంతో సరికొత్త సాంకేతికతకు శ్రీకారం చుట్టాడు. ఇప్పుడు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ శాస్త్రవేత్త తయారుచేసిన రోబోచెఫ్ 'బుచుక్' అత్యంత ప్రాచుర్యం పొందింది. అమ్మ చేతి వంటను తలపించే వంటకాలు చేసే అరుదైన ఆవిష్కరణ బుచుక్ రూపకల్పన అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. బందరుకు చెందిన యువకుడు జె అమర్నాథ్ సాంకేతికత సాయంతో వంటకాలు చేసే పరికరం బుచుక్ రోబోచెఫ్ రూపొందించాడు. అంతేకాదు కూచిపూడి





తెలంగాణా గవర్నర్ తమిళసైకు వివరిస్తున్న అమర్నాథ్

నాట్యంలో కూడా శిక్షణ పొంది అనేక ప్రాంతాల్లో అనేక వేదికలపై నాట్యాన్ని ప్రదర్శించాడు. ఇండోర్లో ఉద్యోగం చేస్తున్నప్పుడు అమ్మ చేతి వంటకు దూరమైన పరిస్థితిలో వంట చేసే పరికరం ఉంటే బాగుండేది అన్న ఆలోచన కల్గిందని, ఆ ఆలోచనకు రూపకల్పన చేయాలని అమర్నాథ్ సంకల్పించాడు. ఇండోర్‌లో ఉద్యోగం వదిలి హైదరాబాదు వచ్చాక రోబో తయారు చేయడాన్ని ప్రారంభించాడు. ఇందుకుగాను బీటెక్ విద్యార్థులు తరుణ్, సుబ్రమణ్యంల సహకారంగా తీసుకున్నాడు. ముగ్గురు కలిసి మూడు సంవత్సరాల పాటు మార్పులు, చేర్పులు చేసుకుంటూ చివరకు ఒక రూపం తెచ్చారు. దానికి బుచుక్ అని పేరు పెట్టారు. ఆ పేరు పెట్టడం వెనుక చాలా అర్థం ఉందంటాడు అమర్నాథ్. చిన్న పిల్లలను ఆడిస్తున్నప్పుడు ఎంచక్కా బుచుక్ అంటూ ఉంటాం. అదే వంట చేసే పరికరం రోబోకు బుచుక్ అని పేరు పెట్టారు. కాగా ఈ రోబో చెఫ్ 10 రకాల పప్పుకూరలు, పది రకాల ఫ్రై కూరలు, పది రకాల సాంబార్లు, రసంతో పాటు దక్షిణ భారత, దక్షిణ భారతానికి సంబంధించిన పన్నీరు బటర్ మసాలా, కడైవెజ్, మిక్స్‌డ్ వెజిటబుల్ కర్రీ తయారు చేస్తుంది. ఇటీవల హైదరాబాదులో జరిగిన ఎగ్జిబిషన్లలో పలుమార్లు పరికరం రోబో చెఫ్ బుచుక్ ఉపోయోగించి కొన్ని రకాల కూరలు వండి ప్రదర్శించారు. అయితే ఇంకా మార్కెట్లోకి రావటానికి సంవత్సరం కాలం పడుతుందని అంటున్నారు అమర్నాథ్. దీని పట్ల ఆసక్తి ఉన్నవారు వెబ్సైట్లో buchuk.inలో చూడొచ్చునంటున్నారు. కాగా ఇటీవల హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్లో తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసైకు రోబో బుచుక్ పనిచేసే విధానాన్ని అమర్నాథ్ వివరించారు. ఆమె రోబో వంట చేసే విధానాన్ని పరిశీలించి, వివరాలు తెలుసుకుని అమర్నాథ్, మిత్రబృందాన్ని ప్రశంసించారు. కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం ఇందుపల్లి వంటన్నల పేరు మారుమూల గ్రామం నుంచి ఢిల్లీ వరకూ తెలుసన్న విషయం అందరికీ తెలిసిందే. తాజాగా మచిలీపట్నం యువకుడు అమర్నాథ్ కృత్రిమమేథతో తయారుచేసిన రోబోచెఫ్ (బుచుక్) నేడు అదేస్థాయిలో ప్రాచుర్యం పొందుతుందనటంలో ఎలాంటి సందేహం లేదు. అమర్నాథ్ ఇప్పటికే పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు.

ఎస్‌సి విద్యార్థుల ఖాతాల్లోనే జగనన్న విద్యాదీవెన నిధులు జమ

కృష్ణాజిల్లా ఎస్‌సి సంక్షేమ సాధికారత అధికారి సరస్వతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

2022-2023 విద్యాసంవత్సరం నుండి ఎస్ సి విద్యార్థులకు మంజూరయ్యే జగనన్న విద్యా దీవెన నిధులను ప్రభుత్వం నేరుగా విద్యార్థుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తుందని జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి కె. సరస్వతి తెలిపారు. జిల్లాలోని కళాశాలల్లో చదువుకునే ఎస్‌సి విద్యార్థినీ విద్యార్థులంతా



తమ బ్యాంకు ఖాతాను ఆధార్ నెంబర్‌కు 'ఎన్‌పిసిఐ పోర్టల్‌లో అతి త్వరగా అనుసంధానం చేసుకోవాలన్నారు. వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో నిర్ధారణ చేసుకోవాలన్నారు. ఎన్‌పిసిఐ పోర్టల్లో పేర్లు అనుసంధానం చేసుకున్నవారికి మాత్రం జగనన్న విద్యాదీవెన నిధుల మంజూరు జరుగుతుందని వివరించారు. జిల్లాలోని ప్రిన్సిపాల్స్ అందరూ తమ కళాశాలలో చదువుతున్న ఎస్‌సి విద్యార్థులందరికీ సమాచారం అందించాలని కోరారు. బుధవారంనాటికి అనుసంధానం అయ్యే విధంగా చూడాలని కోరారు.

నేడు జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశాలు

సిఇఓ జి.శ్రీనివాస్ వెల్లడి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశాలు బుధవారం ఉదయం 9 గంటల నుండి జిల్లా పరిషత్‌లో ఆయా సంఘాల చైర్మన్ల అధ్యక్షతన జరుగుతాయని కృష్ణాజిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వ హణాధికారి జి.శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం ఒంటగంటకు చైర్ పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన ప్రత్యేక సర్వసభ్య సమావేశం బడ్జెట్‌పై జరుగుతుందని వివరించారు.

31న మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జిల్లా ఉపాధి కల్పన, సిడాప్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీ ఉదయ 10 గంటల నుండి నగరంలోని ఐడిఐ కళాశాలల రోడ్డులోని రమేష్ హాస్పిటల్ ఎదురుగా గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఐటిఐ డిప్లొమా, డిగ్రీ, బి-టెక్, పోస్ట్ గ్రాడ్యుయేషన్, ఫార్మసీ అర్హత కలిగిన విద్యార్థులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆన కోరారు. ఇతర వివరాలకు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి 77996 69907, 80087 42842, 85018 96034 సంప్రదించాలని కోరారు.

ఉద్యోగుల పరిష్కారం అయ్యేవరకూ ఉద్యమ కార్యాచరణ : సూర్యనారాయణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కష్ణా) : ఉద్యోగులకు బకాయి ఉన్న ప్రతి పైసా ప్రభుత్వం చెల్లించే వరకు దశలవారీగా ఉద్యమ కార్యాచరణ కొనసాగిస్తామని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ .సూర్యనారాయణ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘ కష్ణాజిల్లా సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు పి.రాము అధ్యక్షతన మంగళవారం మచిలీపట్నం వలందపాలెంలోని ప్రైవేట్ కన్వెన్షన్ హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయన మీడియాతో మాట్లాడారు.

'పది'పై పక్కా ప్రణాళికతో కృషి

(మొదటి పేజీ తరువాయి)

ఫలితాల సాధనకు విద్యాశాఖ ప్రత్యేక కార్యచరణ అమలు చేసింది. దీంతో ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రతి రోజూ ప్రత్యేక తగరతుల ద్వారా శిక్షణ ఇస్తున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపుతున్నారు. పిల్లల చదువు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ప్రత్యేకంగా స్టడీ అవర్ నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక దష్టి సారించాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. గన్నవరం మండలం గొల్లనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది నవంబర్ నుండి 100 రోజుల ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో 50 రోజుల సంసిద్ధత ప్రణాళికలో భాగంగా ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయులు కె.ఎస్.జగదీశ్వరరావు అందించిన వివరాల ప్రకారం....పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల ద్వారా శిక్షణ ఇస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 8 నుండి 9 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 5.30 వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. వారంలో ఒకరోజు విద్యార్థులకు పరీక్ష నిర్వహించి వారిలో సామర్థ్యాన్ని గుర్తిస్తున్నారు. ఫిబ్రవరిలో రెండు సార్లు సన్నద్ధత పరీక్షలు, మార్చిలో హెరీమ్ టెస్ట్ నిర్వహించారు. పరీక్షా ఫలితాల ఆధారంగా, చదువులో వెనకబడిన విద్యార్థులను సి, డి గ్రేడ్లుగా విభజించి ఒక్కో ఉపాధ్యాయుడు ఐదుగురు విద్యార్థుల చొప్పున దత్తతతీసుకుని, ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

సర్టిఫికెట్లు పోయినవి

మేత్ర వెంకటేష్, తండ్రి వెంకట్రామయ్య, పడమటలంకపల్లి, పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా అను నేను మంటాడ నుండి లంకపల్లి వస్తుండగా మార్గమధ్యంలో నా టెన్త్‌క్లాస్, ఇంటర్మీడియట్, బ్రిడ్జ్‌కోర్స్‌ల ఒరిజినల్ మార్కుల లిస్టులు జారిపోయాయి. ఎవరికైనా దొరికిన యెడల క్రింది అడ్రస్‌కు, ఫోన్ నెంబర్‌కి సమాచారం ఇవ్వగలరు.

ఇట్లు
మేత్ర వెంకటేష్, తండ్రి : వెంకట్రామయ్య,
పడమటలంకపల్లి, పమిడిముక్కల మండలం,
కృష్ణాజిల్లా.
సెల్ : 9533838372, 6302932704

CHANGE OF NAME

I, **Gubbala Vijayasanthi, W/o Tata Ramesh**(New Name), Previously called **Tata Vijayasanthi** (Old Name) doing Government Employee and resident of Flat No.104, Apple Residency, Karanam gari Bazar, Poranki, Penamaluru Mandal, Krishna District, A.P.-521137, India and I intend to change my name from **Tata Vijayasanthi** (Old Name) to **Gubbala Vijayasanthi** (New Name).Hence forth I am being called as **GUBBALA VIJAYASANTHI** (New Name) for all purpose

గ్రామ పంచాయతి కార్యాలయము, చీమలపాడు

టెండరు ప్రకటన

తేది:27-3-2023

ఎన్‌టిఆర్‌జిల్లా, ఎ.కొండూరు మండలం, చీమలపాడు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు ది. 29-03-2023వ తేదీ మధ్యాహ్నం 2.00 గం.లకు చీమలపాడు గ్రామపంచాయతీ కార్యాలయం నందు సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శి చే లేదా వారి అనుమతి పొందిన వారిచే స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 12.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరము	పనికాలము	ధరావత్తు రూ.
1.	గ్రామపంచాయతీలో పిడబ్ల్యుఎస్ స్కీం నిర్వహణ -2 (ఇద్దరు వ్యక్తుల సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	గ్రామపంచాయతీ పరిధిలో వీధి దీపముల నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
3.	గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య పనుల కొరకు -2 (ఇద్దరు వ్యక్తుల సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతములు చెల్లించబడును.

సం॥ శ్రీమతి మోర్ల లక్ష్మి
సర్పంచ్
గ్రామపంచాయతీ, చీమలపాడు

సం॥ టి.శోభన్‌బాబు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ,చీమలపాడు

గ్రామ పంచాయతి కార్యాలయము, కంభంపాడు

టెండరు ప్రకటన

తేది:27-3-2023

ఎన్‌టిఆర్‌జిల్లా, ఎ.కొండూరు మండలం, కంభంపాడు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు ది. 29-03-2023వ తేదీ ఉదయం 11.00 గం.లకు కంభంపాడు గ్రామపంచాయతీ కార్యాలయం నందు సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శి చే లేదా వారి అనుమతి పొందిన వారిచే స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 12.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరము	పనికాలము	ధరావత్తు రూ.
1.	గ్రామపంచాయతీలో పిడబ్ల్యుఎస్ స్కీం నిర్వహణ -2 (ఇద్దరు వ్యక్తుల సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	గ్రామపంచాయతీ పరిధిలో వీధి దీపముల నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
3.	గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య పనుల కొరకు -2 (ఇద్దరు వ్యక్తుల సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతములు చెల్లించబడును.

సం॥ శ్రీమతి కోట పుల్లమ్మ
సర్పంచ్
గ్రామపంచాయతీ, కంభంపాడు

సం॥ టి.శోభన్‌బాబు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, కంభంపాడు

గ్రామ పంచాయతి కార్యాలయము, కృష్ణారావుపాలెం

టెండరు ప్రకటన

తేది:27-3-2023

ఎన్‌టిఆర్‌జిల్లా, ఎ.కొండూరు మండలం, కృష్ణారావుపాలెం గ్రామపంచాయతీలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు ది. 29-03-2023వ తేదీ సాయంత్రం 04.00 గం.లకు కృష్ణారావుపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం నందు సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శి చే లేదా వారి అనుమతి పొందిన వారిచే స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 12.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరము	పనికాలము	ధరావత్తు రూ.
1.	గ్రామపంచాయతీలో పిడబ్ల్యుఎస్ స్కీం నిర్వహణ -2 (ఇద్దరు వ్యక్తుల సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	గ్రామపంచాయతీ పరిధిలో వీధి దీపముల నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
3.	గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య పనుల కొరకు -2 (ఇద్దరు వ్యక్తుల సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతములు చెల్లించబడును.

సం॥ శ్రీమతి పర్వతనేని నాగమల్లేశ్వరి
సర్పంచ్
గ్రామపంచాయతీ, కృష్ణారావుపాలెం

సం॥ టి.శోభన్‌బాబు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, కృష్ణారావుపాలెం

గ్రామ పంచాయతి కార్యాలయము, మాధవరం

టెండరు ప్రకటన

తేది:27-3-2023

ఎన్‌టిఆర్‌జిల్లా, ఎ.కొండూరు మండలం, మాధవరం గ్రామపంచాయతీలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు ది. 29-03-2023వ తేదీ ఉదయం 11.00 గం.లకు మాధవరం గ్రామపంచాయతీ కార్యాలయం నందు సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శి చే లేదా వారి అనుమతి పొందిన వారిచే స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 12.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరము	పనికాలము	ధరావత్తు రూ.
1.	గ్రామపంచాయతీలో పిడబ్ల్యుఎస్ స్కీం నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	గ్రామపంచాయతీ పరిధిలో వీధి దీపముల నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతములు చెల్లించబడును.

సం॥ శ్రీమతి కుక్కల వెంకట సీతమ్మ
సర్పంచ్
గ్రామపంచాయతీ, మాధవరం

సం॥ కె.టి.రాజు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, మాధవరం

గ్రామ పంచాయతి కార్యాలయము, పొలిశెట్టిపాడు

టెండరు ప్రకటన

తేది:28-3-2023

ఎన్‌టిఆర్‌జిల్లా, ఎ.కొండూరు మండలం, పొలిశెట్టిపాడు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు ది. 30-03-2023వ తేదీ ఉదయం 11.00 గం.లకు పొలిశెట్టిపాడు గ్రామపంచాయతీ కార్యాలయం నందు సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శి చే లేదా వారి అనుమతి పొందిన వారిచే స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 01.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరము	పనికాలము	ధరావత్తు రూ.
1.	గ్రామపంచాయతీ పరిధిలో వీధి దీపముల నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	గ్రామపంచాయతీ పరిధిలో పిడబ్ల్యుఎస్ స్కీం నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతములు చెల్లించబడును.

సం॥ బొల్లిపోగు చిట్టిబాబు
సర్పంచ్
గ్రామపంచాయతీ, పొలిశెట్టిపాడు

సం॥ ఎం.భాస్కరరావు
పంచాయతీ కార్యదర్శి
పొలిశెట్టిపాడు. ఫోన్: 98481 64185

గ్రామ పంచాయతి కార్యాలయము, మారేపల్లి

టెండరు ప్రకటన

తేది:28-3-2023

ఎన్‌టిఆర్‌జిల్లా, ఎ.కొండూరు మండలం, మారేపల్లి గ్రామపంచాయతీలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు ది. 30-03-2023వ తేదీ ఉదయం 12.00 గం.లకు మారేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం నందు సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శి చే లేదా వారి అనుమతి పొందిన వారిచే స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 02.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరము	పనికాలము	ధరావత్తు రూ.
1.	గ్రామపంచాయతీ పరిధిలో వీధి దీపముల నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	గ్రామపంచాయతీ పరిధిలో పిడబ్ల్యుఎస్ స్కీం నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతములు చెల్లించబడును.

సం॥ తాళ్ళూరి నాగేశ్వరరావు
సర్పంచ్
గ్రామపంచాయతీ, మారేపల్లి.

సం॥ ఎం.భాస్కరరావు
పంచాయతీ కార్యదర్శి
మారేపల్లి. ఫోన్: 98481 64185

గ్రామ పంచాయతి కార్యాలయము, జీళ్ళకుంట

టెండరు ప్రకటన

తేది:28-3-2023

ఎన్‌టిఆర్‌జిల్లా, ఎ.కొండూరు మండలం, జీళ్ళకుంట గ్రామపంచాయతీలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు ది. 31-03-2023వ తేదీ ఉదయం 11.00 గం.లకు జీళ్ళకుంట గ్రామపంచాయతీ కార్యాలయం నందు సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శి చే లేదా వారి అనుమతి పొందిన వారిచే స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 02.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరము	పనికాలము	ధరావత్తు రూ.
1.	గ్రామపంచాయతీ పరిధిలో వీధి దీపముల నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	గ్రామపంచాయతీ పరిధిలో పిడబ్ల్యుఎస్ స్కీం నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతములు చెల్లించబడును.

సం॥ ధారావతు బుద్ధు
సర్పంచ్
గ్రామపంచాయతీ, జీళ్ళకుంట

సం॥ ఎం.భాస్కరరావు
పంచాయతీ కార్యదర్శి
జీళ్ళకుంట ఫోన్: 98481 64185

గ్రామ పంచాయతి కార్యాలయము, వల్లంపట్ల

టెండరు ప్రకటన

తేది:28-3-2023

ఎన్‌టిఆర్‌జిల్లా, ఎ.కొండూరు మండలం, వల్లంపట్ల గ్రామపంచాయతీలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు ది. 31-03-2023వ తేదీ ఉదయం 10.00 గం.లకు వల్లంపట్ల గ్రామపంచాయతీ కార్యాలయం నందు సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శి చే లేదా వారి అనుమతి పొందిన వారిచే స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 02.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరము	పనికాలము	ధరావత్తు రూ.
1.	గ్రామపంచాయతీ పరిధిలో వీధి దీపముల నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	గ్రామపంచాయతీ పరిధిలో పిడబ్ల్యుఎస్ స్కీం నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతములు చెల్లించబడును.

సం॥ జూపల్లి రాజేష్‌కుమార్
సర్పంచ్
గ్రామపంచాయతీ, వల్లంపట్ల

సం॥ ఎం.భాస్కరరావు
పంచాయతీ కార్యదర్శి
వల్లంపట్ల. ఫోన్: 98481 64185

గ్రామ పంచాయతి కార్యాలయము, గొల్లమందల

టెండరు ప్రకటన

తేది:28-3-2023

ఎన్‌టిఆర్‌జిల్లా, ఎ.కొండూరు మండలం, గొల్లమందల గ్రామపంచాయతీలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు ది. 31-03-2023వ తేదీ మధ్యాహ్నం 01.00 గం.లకు గొల్లమందల గ్రామపంచాయతీ కార్యాలయం నందు సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శి చే లేదా వారి అనుమతి పొందిన వారిచే స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 04.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరము	పనికాలము	ధరావత్తు రూ.
1.	గ్రామపంచాయతీ పరిధిలో వీధి దీపముల నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	గ్రామపంచాయతీ పరిధిలో పిడబ్ల్యుఎస్ స్కీం నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతములు చెల్లించబడును.


సం॥ దాడి చరిత
సర్పంచ్
గ్రామపంచాయతీ, గొల్లమందల


సం॥ ఎం.భాస్కరరావు
పంచాయతీ కార్యదర్శి
గొల్లమందల ఫోన్: 98481 64185

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం : వైసిపి

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంగళవారంనాడు ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. అవనిగడ్డ : రాష్ట్రంలో ప్రతి మహిళ తమ సొంత కాళ్ళ పై నిలబడి జీవించాలనేదే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. స్థానిక ద్ద వైసిపి కార్యాలయం వద్ద ఆసరా కార్యక్రమం


అవనిగడ్డలో



తోట్లవల్లూరులో

నిర్వహించారు. డిఆర్‌డిఏ ఏరియా కోఆర్డినేటర్ రవిబాబు అధ్యక్షత వహించారు. రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, వైసిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లి శ్రీనివాసరావు, వైసీపీ యువ నాయకులు సింహాద్రి వికాస్, రాష్ట్ర మౌలిక వసతుల శాఖ డైరెక్టర్ మద్ది చిన్న, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, మండల పరిషత్ ఉపాధ్యక్షులు దిడ్ల కిరణ్, సర్పంచ్‌లు ఎం.లక్ష్మీ తిరుపతమ్మ, సనకా సుబ్రహ్మణ్యంతోపాటు నలుకుర్తి పథ్వి రాజు, కోడూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు :** స్వయం సహాయక సంఘాల మహిళలకు వైఎస్సార్ ఆసరా ద్వారా ప్రభుత్వం మేలు చేస్తుందని ఎమ్మెల్యే కేపీ సారథి అన్నారు. స్థానిక ప్రధానసెంటర్లో మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సారథి పాల్గొని ఉయ్యూరు పట్టణ, మండల పరిధిలో 1354 స్వయం సహాయక సంఘాలకు చెందిన 13,277 మంది మహిళలకు మూడో విడత ఆసరాగా రూ.12కోట్ల 68 లక్షలు పంపిణీ చేశారు. ఉయ్యూరు ఛైర్మన్ వి. సత్యనారాయణ, వైస్ ఛైరన్ సురేశ్బబు కమిషనర్ వెంకటేశ్వర రావు, ఎంపీపీ చీలి కల్పన ఎంపీడీవో విమాదేవి, పట్టణ పార్టీ అధ్యక్షుడు జంపాన కొండలరావు, పార్టీ జిల్లా నాయకుడు రాజులపాటి రామచంద్రరా వు, ఏఎంసీ ఛైర్మన్ వల్లభనేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** మండలం పరిధిలో వైయస్సార్ ఆసరా మండల స్థాయి కార్యక్రమం బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక చల్లపల్లి వికాస కేంద్రంలో ఆసరా సభ నిర్వహిస్తున్నట్లు ఏపిఎం సిహెచ్ వివి బాపనయ్య తెలిపారు. **గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరు పాలిసీతల కేంద్రం సమావేశపు మందిరంలో డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్ మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం వైస్ ప్రెసిడెంట్ పాలేటి చంటి ఇంచార్జ్ ఎంపీడీవో దిలీప్ కుమార్, ఏపీఎంఓ యన్. సాంబమూర్తి, సీసీలు కుంచెం వెంకటేశ్వర్లు, వీరమాచినేని లక్ష్మి, చోడవరపు నాగరత్నం, మండల సర్పంచులు, ఎంపిటిసిలు, పిఏసిఎస్ అధ్యక్షులు, వివిధ శాఖల అధికారులు, వైయస్సార్ పార్టీ మండల నాయకులు, డ్వాక్రా మహిళలు, వెలుగు మిత్రాలు, సిబ్బంది పాల్గొన్నారు. **తోట్లవల్లూరు :** . తోట్ల వల్లూరులో మంగళవారం వైయస్సార్ ఆసరా మూడవ విడత చెక్కులను పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పంపిణీచేశారు. తోట్లవల్లూరు మండలంలో మొత్తం 810 డ్వాక్రా గ్రూపుల కు గాను రూ.8,13,67,654 విడుదల అయ్యాయన్ని తెలిపారు. ఎంపీపీ ఈడుపుగంటి రాజామణి, జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీలు కళ్ళం సాంబశివారెడ్డి, మల్లంపల్లి వెంకటేశ్వరరావు, వైఎస్ఆర్సిపి నాయకులు నడకుదురు రాజేంద్ర, ఐకెపి ఏపిఎం జి కష్ణంరాజు, ఎంపీడీవో స్వర్ణలత, తాసిల్దార్ కట్ట వెంకట శివయ్య, ఐకెపి సీసీలు, బుక్ కీపర్లు,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్పి నాయకులు, డాక్రా మహిళలు పాల్గొన్నారు. **గన్నవరం (ఉంగుటూరు) :** ఉంగుటూరులో రూ.10.80 కోట్ల చెక్కును ఎఎంసి ఛైర్మన్ అంజనీకుమారి అందజేశారు. ఏపిఎం సాంబశివరావు, ఎంపీపీ సరోజినీ, ఎంపీడీవో శేషగిరిరావు, ఎండి గౌసాని, అధికారులు పాల్గొన్నారు.

విధానాలను మార్చుకోకపోతే మోదీని గద్దె దించుతాం

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు

ప్రజాశక్తి - గుడివాడ

కేంద్రంలోని బిజెపి ప్రధాని మోదీ తన అప్రజాస్వామిక విధానాలను మార్చుకోకపోతే గద్దె దించుతామని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు హెచ్చరించారు. గుడివాడలోని సంఘ కార్యాలయంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా శిక్షణా తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయి. జిల్లా సహాయ కార్యదర్శి బి.ఆదిశేషు అధ్యక్షత వహించారు. దడాల సుబ్బారావు మాట్లాడుతూ భారతదేశ రాజకీయాల్లో మతోన్మాదులు, కార్పొరేట్ శక్తుల పట్టు రోజురోజుకూ పెరుగుతూ వస్తోందన్నారు. నగదీకరణ పేరుతో ప్రభుత్వ సంపదను కార్పొరేట్లకు కారు చౌకగా అప్పగించే కార్యక్రమం మోదీ ప్రభుత్వం అవలంభిస్తోందన్నారు. గౌతమ్ ఆదానీకి వేలకోట్ల రూపాయలు సమకూర్చే పనిని మోదీ తన నెత్తిన పెట్టుకున్నారన్నారు. అమెరికాలో ఉన్న హిడెన్ బర్గ్ నివేదిక బయటకు వచ్చిన తరువాత ఆదానీ ఆస్తుల బాగోతం బట్టబయలై షేర్ మార్కెట్లో సగానికి సగం పడిపోయాయన్నారు. వ్యవసాయ పనులు వ్యవసాయ కార్మికులు పనులేక వలసలు పోయే పరిస్థితి నెలకొందన్నారు. ఈ పరిస్థితి అరికట్టాలంటే ఉపాధికి రూ.20 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రఘు, జిల్లా ప్రధాన కార్యదర్శి మురాల రాజేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కీలకమైన కొన్ని అభివృద్ధి పనులు చేయాల్సిన ఆవశ్యకతను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి దష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన ముఖ్యమంత్రి అభివద్ధి నిధులు(సిఎండీఎఫ్) నుంచి సత్వరమే రూ.2 కోట్లు మంజూరు చేశారని ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ మంగళవారం తెలిపారు. ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు సాకారం కాబోతున్నాయని చెప్పారు. ఉంగుటూరు మండలంలో, తేలప్రోలు గ్రామానికి రూ.30 లక్షలతో ప్రజల దాహార్తి తీర్చడం కోసం ఎస్.ఎస్ ట్యాంకు నిర్మాణం, రూ.25 లక్షల నిధులతో హనుమాన్ జంక్షన్‌లో కాపు కళ్యాణ మండపం, గన్నవరం బీసీ కాలనీలో రూ.20 లక్షల నిధులతో కమ్యూనిటీ హాలు నిర్మాణం, గన్నవరం టౌన్ నందు ఇస్లాంపేట, ఓసీ బ్రాహ్మణ, బీసీ ఏరియా, వెంకటనరసింహాపురం పద్మశాలీ, తెంపల్లి బీసీ కాలనీ, బాపులపాడు మండలం సింగన్నగూడెం బీసీ ఏరియాలో ఒక్కొక్కటి రూ.10 లక్షల నిధులతో నిర్మించేలా ఆరు కమ్యూనిటీ హాళ్ళు, ఉంగుటూరు మండలం ఇందుపల్లిలో పైపులైను విస్తరణ పనులకు రూ.10 లక్షలు, ఆముదాలపల్లి, కొయ్యగూరపాడులో తాగునీటి పథకాల మరమ్మత్తులకు రూ.10 లక్షలు, బాపులపాడు మండలం కె.సీతారాంపురంలో ఎస్సీ కాలనీ మీదుగా వెళ్ళిన 11కేవీ విద్యుత్తు లైను మార్చడానికి రూ.5 లక్షలు మంజూరు చేశారని వివరించారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడులో కాపు, తూర్పు కాపులకు రూ.50 లక్షలతో కమ్యూనిటీ హాళ్ళు మంజూరు చేయించారన్నారు. వీటిని ఆమోదిస్తూ, పనుల నిర్వహణకు పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేస్తూ కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశాలు జారీ చేశారన్నారు. ఆర్థికంగా కొంత ఇబ్బందికర పరిస్థితులు ఉన్నప్పటికీ అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి వంశీ గన్నవరం నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

జలదీశ్వర స్వామిని దర్శించుకున్న అఘోర బాలకృష్ణ

ఘంటసాల : ఘంటసాలలోని శ్రీ బాల పార్వతీ సమేత జలదీశ్వర స్వామి వారిని వారణాసిలోని అఘోర శక్తిపీఠం వ్యవస్థాపకుడు అఘోర వైఎస్ బాలకృష్ణ మంగళవారం దర్శించుకున్నారు. అర్చకులు చావలి కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ సత్కరించారు. టీటీ హాస్పిటల్ సీనియర్ అసిస్టెంట్ చలమలశెట్టి పోలయ్య, ఉమాదేవి, పామర్తి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి : ఎడి

కలెక్టరేట్ (కృష్ణా) : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి రామ్ కుమార్ సూచించారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగ నివారణ జాతీయ,. రాష్ట్ర కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చివరి రోజు మంగళవారం కానూరు పి.వి.పి సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతుల, టి.జి మరియు వయోవద్ధుల సంక్షేమ శాఖ, కష్ణాజిల్లా వారి ఆధ్వర్యంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆర్పి గర్రె శంకరరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్, కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతి కార్యాలయము, ఎ.కొండూరు

టెండరు ప్రకటన

తేది:27-3-2023

ఎన్‌టిఆర్‌జిల్లా, ఎ.కొండూరు మండలం, ఎ.కొండూరు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు ది. 29-03-2023వ తేదీ ఉదయం 11.00 గం.లకు ఎ.కొండూరు గ్రామపంచాయతీ కార్యాలయం నందు సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శి చే లేదా వారి అనుమతి పొందిన వారిచే స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 12.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరము	పనికాలము	ధరావత్తు రూ.
1.	గ్రామపంచాయతీలో పిడబ్ల్యుఎస్ స్కీం నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	గ్రామపంచాయతీ పరిధిలో వీధి దీపముల నిర్వహణ -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతములు చెల్లించబడును.

సం॥ వెంపాటి రజని
సర్పంచ్
గ్రామపంచాయతీ, ఎ.కొండూరు

సం॥ కె.టి.రాజు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, ఎ.కొండూరు

మౌలిక వసతులను ఏర్పాటుచేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

గుడివాడలో మల్లాయపాలెంలో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాల వద్ద మౌలిక వసతుల అభివృద్ధి పనులు, త్రాగునీటి వసతి కల్పన వంటి వసతులు ఏప్రిల్ 15 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ బంగ్లాలో టిడ్కో అధికారులతో కలెక్టర్ గుడివాడలో టిట్కో గహ నిర్మాణాలు మౌలికవసతుల కల్పన, లబ్ధిదారులకు బ్యాంకు రుణాల మంజూరు లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుడివాడలో టిడ్కో గహాల లబ్ధిదారులలో బ్యాంకు రుణాలు అవసరమైన 7328 మందికి రూ 262.51 కోట్లు మంజూరు లక్ష్యానికి గాను ఇప్పటివరకు 6037 మందికి రూ.165.86 కోట్లు 13 బ్యాంకుల ద్వారా మంజూరయ్యాయన్నారు. మిగలిన లబ్ధిదారులకు సత్వరమే రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. 8912 మందికి గాను ఇప్పటివరకు 5761 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయన్నారు. మిగతా వారికి రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, టిట్కో పిఓ చిన్నోడు, గుడివాడ ఆర్డిఓ పద్మావతి, డిఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, జిల్లా రిజిస్ట్రార్ టి. ఉపేంద్ర రావు, గుడివాడ మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి : పేర్ని

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్




జీతాలు అందక ఆందోళన బాట చేపట్టిన జిల్లా ప్రభుత్వ సర్వోజన ఆసుపత్రి వైద్య ఉద్యోగులు, సిబ్బంది నిరసన కార్యక్రమాలు మంగళవారం 5వ రోజుకి చేరాయి. ఆసుపత్రి వద్దకు వచ్చి ఆందోళన చేస్తున్న వైద్య సిబ్బందితో మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య(నాని)మాట్లాడారు. రెండు రోజుల్లో జరగనున్న వైద్య విజ్ఞాన పరిషత్ సమావేశంలో ఉన్నతాధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

టిడిపిలో 50 మంది చేరిక

ప్రజాశక్తి-గుడివాడ

తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము సమక్షంలో గుడివాడ రూరల్ మండలం నూజెళ్ళ, చిరుచింతల గ్రామాలకు చెందిన పలువురు గ్రామస్తులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం గుడివాడ పట్టణంలోని వెనిగండ్ల రాము కార్యాలయంలో దాదాపు 50 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి వెనిగండ్ల రాము కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ మాజీ ఛైర్మన్ గుత్తా చంటి, టిడిపి నాయకులు చిట్టిబాబు, అడుసుమిల్లి లక్ష్మణరావు, గోగుళ్ళమూడి నాగరాజు, టి రామకృష్ణ, సింగవరపు కిషోర్, సింగవరపు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ క్రీడల్లో చందనాల భవానీ ప్రతిభ

ప్రజాశక్తి-పెదపారుపూడి

కబడ్డీ, షార్ట్‌పుట్‌లలో జాతీయస్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన క్రీడాకారిణిగా వెంట్రప్రగడ గ్రామానికి చెందిన చందనాల భవాని ప్రతిభ చూపారు. సోమవారం డెహ్రాడూన్, పూణేలో జరిగిన ఆలిండియా సివిల్ సర్వీస్ టోర్నమెంట్లో కబడ్డీ, షాట్ పుట్‌లో పాల్గొని ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పెదపారుపూడి మండలం వెంట్రప్రగడ గ్రామానికి చెందిన క్రీడాకారిణి భవాని జాతీయ స్థాయిలో రాష్ట్రానికి పతకం తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. ఓ సాధారణ కుటుంబంలో పుట్టిన భవాని ఉయ్యూరు మండలం ముదునూరులో డ్రిల్ మాస్టర్‌గా పనిచేస్తున్నారన్నారు. విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తయారు చేస్తూ ఆమెలో కూడా వన్నె తగ్గని విధంగా క్రీడల పట్ల మక్కువ చూపుతూ జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయమన్నారు.

ఎపి జెన్‌కో నిర్ణయంతో ఉద్యోగుల్లో ఆందోళన

- విరామ సమయంలోనూ రెండుసార్లు బయోమెట్రిక్ వేయాలని నోటీసులు
- పని గంటలు పెంచే యోచనలో యాజమాన్యం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఉగాది నుంచి ఎపి జెన్‌కో తీసుకున్న నిర్ణయంతో ఉద్యోగులు ఆందోళనలో ఉన్నారు. ఈ నెల 21న ఉగాది ముందురోజు యాజమాన్యం ఉద్యోగులకు రెండు నోటీసులు జారీ చేయడంతో ఈ ఆందోళన మొదలైంది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ప్రతి ఉద్యోగి రోజుకు ఇప్పుడు వేస్తున్న రెండు సార్లు బయోమెట్రిక్ కాకుండా భోజన విరామ సమయంలో మరో రెండు సార్లు బయోమెట్రిక్ వేయాలంటూ జెన్‌కో ఎండి బి.శ్రీధర్ ఉత్తర్వుల్లో జారీ చేశారు. మెరుగైన పనితీరుతో పాటు సంస్థ అభివృద్ధి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. భోజన విరామ సమయంలో ప్లాంట్ నుండి బయటకి రావడానికి 20 నిముషాలు సమయం పడుతుందని, దీనివల్ల భోజన సమయం కుదించబడుతుందని ఉద్యోగులు వాపోతున్నారు. అత్యవసర సమయాల్లో యంత్రాల పర్యవేక్షణకు హాజరయ్యే తమకు ఈ విధానం కొత్త సమస్యలు తెచ్చిపెడుతుందని ఇంజనీర్లు అభిప్రాయపడుతున్నారు. ఈ నూతన విధానం సాంకేతికపరమైన సమస్యలకు దారితీస్తుందని ఇబ్రహీంపట్నంలోని ఎన్‌టిటిపియస్ ఐదో దశలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల్లో చర్చ నడుస్తోంది. విధుల నిర్వహణతో పాటు వీడియో, టెలీ కాన్ఫరెన్స్‌లు, రివ్యూ మీటింగ్‌లు అంటూ సెలవులతో పని లేకుండా నిత్యం అధికారులకు అనుగుణంగా ఆయా ఉద్యోగులు నడుచుకోవాల్సి ఉంది. దీంతో సంస్థలోని వివిధ దశల్లో అనేక విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు రోజుకు నాలుగు సార్లు ఒకేసారి బయోమెట్రిక్ వేయడం అసాధ్యమని వారు అంటున్నారు. ప్రభుత్వం తమకు రావాల్సిన డిఎలు, పేరివిజన్ లాంటివి ఇప్పటివరకు చెల్లించకపోగా ఇలాంటి కఠినమైన నిర్ణయాలు తీసుకుని తమని ఇబ్బందులకు గురిచేయడం దారుణమని ఉద్యోగ సంఘాల నాయకులు పెదవి విరుస్తున్నారు. ఈ నూతన బయోమెట్రిక్ విధానంపై అధికారులు తక్షణం పునరాలోచన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో జెఏసి ఆధ్వర్యంలో ఉద్యమాలతోనే సమాధానం చెబుతామని హెచ్చరిస్తున్నారు. యాజమాన్యం అదనపు పని గంటలు చాపకింద నీరులా అమలు చేయడానికి పూనుకోవడంపై ఉద్యోగ సంఘాలు మండిపడుతున్నాయి.

పాత విధానాన్ని అమలు చేయాలని వినతి

ఎపిజెన్‌కో ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదుపై తాజాగా ఇచ్చిన ఆదేశాల అమల్లో వచ్చే ఇబ్బందులను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్ళాలని ఆంధ్రప్రదేశ్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్ 129) ఆధ్వర్యంలో డాక్టర్ ఎన్‌టిటిపియస్ చీఫ్ ఇంజనీర్ అశోక్‌కుమార్‌రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మోదుగు మోహన్‌రావు మాట్లాడుతూ ఎపిజెన్‌కో ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు మీద మార్చి 21న ఇచ్చిన ఆదేశాలను నిలిపివేయాలని, ప్రస్తుత విధానాన్ని కొనసాగించేలా ఎపి జెన్‌కో టాప్ మేనేజ్‌మెంట్‌తో చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల ప్రసాదరావు, కోటేశ్వరరావు, ఎస్‌కె వలీ, తంబికుమార్, చంద్రశేఖర్, అజయ్, రెహమాన్ పాల్గొన్నారు.



సిఇకి వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

దుర్గమ్మ సన్నిధిలో ప్రముఖులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ కుటుంబసభ్యులతో మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో వీరికి స్వాగతం అనంతరం మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి చండీహోమం సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ హరి జవహర్‌లాల్, ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, బచ్చు మాధవీ కష్ణ, చింకా శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు.



డిఎస్‌ఎం స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-భవానీపురం: విద్యాధరపురంలోని కుమ్మరిపాలెం సెంటర్‌లో నూతనంగా నిర్మిస్తున్న దళవాయి సుబ్బరామయ్య హైస్కూల్ (డిఎస్‌ఎం) స్కూల్ భవనానికి మంగళవారం ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ నాడు నేడు పథకం ద్వారా రూ.3.41 కోట్లతో స్కూల్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక 39వ డివిజన్ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ, వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి మైలవరపు దుర్గారావు పాల్గొన్నారు.



విశ్వబ్రాహ్మణులు ఐక్యంగా ఉండాలి : శ్రీకాంత్

ప్రజాశక్తి-భవానీపురం: రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణులు అందరూ ఐక్యంగా ఉండాలని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం బీసీ సంక్షేమ భవన్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛాంబర్‌లో చైర్మన్ అధ్వర్యంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా కొన్ని తీర్మానాలు చేశారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి సంఘ కమిటీలు వేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయాలను ఆధునీకరణ చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో రుద్రభూమి కోసం ప్రభుత్వాన్ని కోరాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు చేవురీ రామస్వామి, ప్రధాన కార్యదర్శి గోకవరపు శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి ఆశ్లేష చారి, రాష్ట్ర నాయకులు భోదిలిపాటి ఉమామహేశ్వరరావు, చేవురి రమేష్, మేడపి ప్రసాద్, జి.కే.ఆనంద్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు కల్లూరి శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.



తిరుపతమ్మ ఆలయంలో బహిరంగ వేలం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి వివిధ రకాల బహిరంగ వేలం పాటలు, సీల్డ్ టెండర్ల ద్వారా రూ.2,06,50,399 ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి లీలా కుమార్ తెలిపారు. మంగళవారం ఆలయ ఆలివేటి మండపంలో నిర్వహించిన వేలం పాటలో తలనీలాలు పోగు చేసుకోను లైసెన్స్ హక్కును ఏలూరు పట్టణానికి చెందిన శ్రీ శ్రీనివాస హెయిర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, వస్త్రములు ప్రోగు చేసుకోను లైసెన్స్ హక్కును గ్రామానికి చెందిన కన్నేటి వెంకటరమణ, ఐస్‌క్రీం విక్రయించే హక్కును గడిపూడి గోపి, నిమ్మకాయలు విక్రయించే హక్కును ఎన్.వెంకట రమణ, చాపలు అద్దెకు ఇచ్చుకునే హక్కును అంగజాల కాశీబాబు దక్కించుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్న కేశవరావు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

'ఆయుష్'లో పక్కటెముకల పగుళ్లకు చికిత్స



ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ: పక్కటెముకుల పగుళ్లకు అత్యాధునిక పద్ధతిలో వాట్స్ (వీడియో అసిస్టెడ్ థొరాకోస్కోపిక్ సర్జరీ) శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు హాస్పటల్ చైర్మన్ డాక్టర్ యార్లగడ్డ రమేష్‌బాబు తెలిపారు. ఆయుష్ ఆసుపత్రిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ వద్ద గల కార్డియోథొరాసిక్ సర్జికల్ టీమ్ నగరంలో మొదటిసారిగా విజయవంతంగా టైటానియం స్క్రూలు, ప్లేట్‌లతో పక్కటెముకల ఓపెన్ రిడక్షన్, ఇంటర్నల్ ఫిక్సేషన్ చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. 37 సంవత్సరాల వయసు గల యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై అతని పక్కటెముకలలో ఎక్కువ సంఖ్యలో ఫ్రాక్చర్స్ అవడంతో పాటు ఊపిరితిత్తులలో గాయం అయ్యిందన్నారు. టైటానియం స్క్రూలు, ప్లేట్లు బిగించి ఓపెన్ రిడక్షన్ ఇంటర్నల్ ఫిక్సేషన్ అనే శస్త్ర చికిత్సను నిర్వహించినట్లు తెలిపారు. దీని వల్ల పేషెంట్ శ్వాసక్రియను మెరుగుపరచడంతో పాటు అతడికి వెంటిలేటర్ సపోర్టు కూడా తీసివేసినట్లు తెలిపారు. ఆరు నెలలు అతనిని గమనించి అతని ఆరోగ్య పరిస్థితి ఏవిధంగా మెరుగుపడుతున్నదీ గమనించినట్లు తెలిపారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం పూర్వ స్థితిలోకి వచ్చి తన పనులను తాను చేసుకుంటున్నాడని తెలిపారు. ఈ సమావేశంలో హాస్పటల్ వైస్ చైర్మన్ డాక్టర్ పి.శ్రీనివాస చౌదరి, కార్డియోథొరాసిక్ సర్జన్లు డాక్టర్ కంఠమనేని శ్రీనివాస సాయి, డాక్టర్ అన్నే సాయి పవన్, పల్మనాలజిస్టు డాక్టర్ ఎం.ఎస్. గోపాలకృష్ణ పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-వన్‌టౌన్: పాతబస్తీ టైలర్‌పేట కళ్యాణ మండపం వీధి కొండపైన మంగళవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో వడ్డాది శ్రీను, నూకరాజు కుటుంబాలకు సంబంధించి పూరిల్లు దగ్ధమైంది. స్థానికులు వెంటనే మంటలు వ్యాపించకుండా ఆర్పి వేశారు. సమాచారం తెలిసిన సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బి.సత్యబాబు, 49 డివిజన్ కార్యదర్శి జి.దుర్గారావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితులకు వెంటనే ప్రభుత్వం పక్కా ఇల్లు ఏర్పాటు చేసి ఆదుకోవాలని, తక్షణ సహాయంగా నిత్యావసర సరుకులు, వంట సామాగ్రి అందించి ఆదుకోవాలని కార్పొరేటర్ బోయి సత్యబాబు అధికారులను కోరారు.





మంచినీటి ఎద్దడి నివారించాలి : టిడిపి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో మంచినీటి ఎద్దడి రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు కోరారు. ఎంపి కేశినేని నాని తన నిధులు నుంచి మొబైల్ వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేసిన సందర్భంగా మంగళవారం అభినందనలు తెలుపుతూ టిడిపి నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు. వైసిపి ప్రభుత్వం ప్రజా అవసరాల కోసం ఒక పని కూడా చేయలేదని విమర్శించారు. టిడిపి పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోట నాగమల్లేశ్వరరావు, చెరుకూరు హైమారావు, సాంబశివరావు, గాడిపర్తి శ్రీనివాసరావు, చేరుకూరు వెంకట్రావు, కేశగాని వెంకటేశ్వర్లు, మన్నేపల్లి వినయ్, అబ్బూరి వెంకటేశ్వరరావు, మువ్వా వీరాంజనేయులు, గింజుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పొట్టిశ్రీరాములు కళాశాలను సందర్శించిన నాక్ బృందం

ప్రజాశక్తి-వన్‌టౌన్: పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణాన్ని యూజీసీ నియమించిన నాక్ బందం పరిశీలించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. కళాశాల ర్యాంకింగ్ నిర్ణయం కోసం యూజీసీ అనుబంధ సంస్థ నేషనల్ అసిస్మెంట్ అండ్ అక్రిటేషన్ కౌన్సిల్ (నాక్) నియమించిన త్రిసభ్య కమిటీ సోమ, మంగళవారాల్లో కళశాలను సందర్శించినట్లు పేర్కొన్నారు. కళాశాల అనుసరిస్తున్న బోధనా పద్దతులు, విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలు అనుసరించే ఇతర కార్యక్రమాలు తదితర అంశాలపై బందం పరిశీలన చేసినట్లు వివరించారు. విద్యార్ధులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్ధులతో సమావేశమై వారి అభిప్రాయాలను సేకరించారని పేర్కొన్నారు. దేశంలోని వివిధ విశ్వవిద్యాల యాలకు చెందిన ప్రముఖులతో కూడిన త్రిసభ్య కమిటీ ఎగ్జిట్ మీట్‌లో విద్యార్ధులను మరింత సమర్ధవతంగా తీర్చిదిద్దేందుకు కషి చేయాలని సూచించారని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

ధనంబోడులో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ధనంబోడులో తాగునీటి సమస్యపై శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. ధనంబోడులో పైప్‌లైన్ నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1500 మీటర్ల వరకు 4 ఇంచ్ డయా పైప్‌లైన్ వేయడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రూ.12 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్‌రావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు, మున్సిపల్ కమిషనర్ చదవోలు నాగ మల్లేశ్వరరావు, డీఈ శివ కోటేశ్వరరావు పాల్గొన్నారు.